తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
23 మార్చి 2024
సంపుటి : 01
సంచిక : 295
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## ఇద్దరు బిఆర్ఎస్ అభ్యర్థుల ఖరారు

-మెదక్ నుంచి వెంకట్రామిరెడ్డి
-నాగర్ కర్నూల్ నుంచి ప్రవీణ్ కుమార్



తరంగాలు-హైదరాబాద్,

తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో కచ్చితంగా గులాబీ జెండా పాతాల్సిందేనని భావిస్తున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వ్యూహ రచన చేస్తున్నారు. ఓ వైపు సిట్టింగ్ ఎంపీలు.. మరోవైపు ఎమ్మెల్యేలు, కీలక నేతలు కారు దిగి హస్తం, కాషాయ గూటికి వెళ్లిపోతున్న -మిగతా 2 లో

## లిక్కర్ స్కామ్‌లో కింగ్‌పిన్ కేజ్రీవాల్




- ఇది ఓ వందకోట్ల వ్యవహారం మాత్రమే కాదు
- ఇందులో 600కోట్ల వరకు చేతులు మారాయి
- ప్రధాన సూత్రధారి కేజ్రీవాల్ మాత్రమే
- కవితతో నేరుగా మాట్లాడినట్టు ఇడి అధికారుల వెల్లడి
- కేజ్రీవాల్ ను కోర్టులో ప్రవేశ పెట్టిన ఇడి

తరంగాలు-న్యూఢిల్లీ,

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కింగ్‌పిన్ కేజ్రీవాల్ అని ఇడి అధికారులు తెలిపారు. ఇది కేవలం వందకోట్ల వ్యవహారం కాదని, లంచాల్లో భాగస్వామ్యం కూడా తోడు కావడంతో ఈ మొత్తం కనీసం 600కోట్లు ఉంటుందని ఇడి కోర్టుకు తెలియచేసింది. గురువారం రాత్రి అరెస్టయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్‌ను రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ అధికారులు ప్రవేశపెట్టారు. ఈ కేసులో ప్రశ్నించేందుకు కేజీవ్రాల్‌ను 10 రోజులపాటు కస్టడీకి అప్పగించాలని జడ్జిని ఈడీ కోరింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్న అరవింద్ కేజీవ్రాల్‌ను గురువారం రాత్రి 9:05 గంటలకు అరెస్టు చేశామని, 24 -మిగతా 3 లో

## విద్యార్థుల జీవితాలతో డ్రగ్స్ ముఠా చెలగాటం

- అమ్మాయిలకు గంజాయి అలవాటు
- వ్యభిచార ఉచ్చులోకి లాగే యత్నాలు



2 లో



## పాలిటెక్నిక్ విద్యార్థిని బలవన్మరణం

తరంగాలు-భూపాలపల్లి,

పురుగుల మందుతాగి పాలిటెక్నిక్ విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. ఈ విషాదకర సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. చిట్యాలకు చెందిన భీముని వైష్ణవి (20) బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఈఐ సెకండ్ ఇయర్ చదువుతున్నది. కాగా, కళాశాల లెక్చరర్లు సాంబయ్య, మాలతి, నాగరాజుల వేధింపుల కారణంతోనే వైష్ణవి ఆత్మహత్యకు పాల్పడిందని తండ్రి నరసింహులు చిట్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది




## సుప్రీంకోర్టులో కవితకు ఎదురుదెబ్బ

-బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లాలని సూచన

తరంగాలు-న్యూఢిల్లీ

సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవితకు ఎదురుదెబ్బ తగిలింది. బెయిల్ కోసం ట్రయల్ కోర్టునే ఆశ్రయించాలని సుప్రీం ధర్మాసనం సూచించింది. తన అరెస్ట్ చట్టవిరుద్ధమంటూ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం ధర్మాసనం విచారణ నిర్వహించింది. రాజ్యాంగ ఉల్లంఘనలకు సంబంధించి కవిత లేవనెత్తిన అంశాలను గతంలో విజయ్ మదన్ లాల్ కేసుకు సుప్రీం ధర్మాసనం జత చేసింది. రాజ్యాంగ ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలను మాత్రమే విచారణ జరుపుతామని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. బెయిల్ తాము ఇవ్వలేమని, ఎవరైనా కింది కోర్టును మొదట ఆశ్రయించాల్సిందేనని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. 6 వారాల్లోగా కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లాలని పిటిషనర్‌కు సూచించింది. బెయిల్ తాము ఇవ్వలేమని, ఎవరైనా కింది కోర్టును మొదట ఆశ్రయించాల్సిందేనని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. కవిత కేసు జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని -మిగతా 2 లో

## కుక్కల దాడిలో గాయపడ్డ చిన్నారి మృతి



తరంగాలు-నిర్మల్,

నిర్మల్ జిల్లాలోని తాటిగూడ గ్రామంలో విషాదం నెలకొంది. వీధి కుక్కల దాడిలో గాయపడిన ఓ నాలుగేండ్ల చిన్నారి చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది. వివరాల్లోకి వెళ్తే.. తాటిగూడ గ్రామానికి చెందిన అమర్ సింగ్, సరిత దంపతులకు కూతురు భూక్యా శాన్వి(4) ఉంది. అయితే మార్చి 2వ తేదీన ఇంటి ముందు ఆడుకుంటున్న శాన్విపై వీధి కుక్కలు దాడి చేశాయి. దీంతో ఆ పాపకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. -మిగతా 2 లో

## కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ ముఠా అరెస్ట్



2 లో



## పోలీస్ అధికారిపై ఫోక్సో కేసు

తరంగాలు-వరంగల్,

కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో గతంలో ఎస్ఐగా పని చేసి ప్రస్తుతం సీఐగా పొరుగు జిల్లాలో పనిచేస్తున్న పోలీస్ అధికారిపై ఫోక్స్ చట్టం కింద కేసు నమోదైనట్లు సమాచారం. 2022లో కేయూలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఆ అధికారి స్టేషన్ పరిధిలో ఒక మహిళతో సన్నిహిత సంబంధాలు నెరిపినట్లు తెలిసింది. ఈ విషయంలో సదరు మహిళ భర్త పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేయగా ఏఆర్‌కు అటాచ్ చేశారు. అనం తరం సీఐగా పదోన్నతి పొంది ఖమ్మం జిల్లాకు, అటునుంచి -మిగతా 2 లో

## రెవిన్యూ అధికారుల వేధింపులతో రైతు బలవన్మరణం

-శవంతో కుటుంబీకుల ఆందోళన



2 లో

# ఇద్దరు బీఆర్ఎస్ అభ్యర్థుల ఖరారు





(మొదటి తరువాయి)
పరిస్థితిలో ఆచితూచి అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. మరోవైపు అభ్యర్థుల దొరక్క బీఆర్ఎస్ నానా తిప్పలు పడాల్సి వచ్చింది. దీంతో ఎమ్మెల్యేలుగా ఓడిన, మాజీ మంత్రులను.. ఇతర పార్టీల నుంచి వచ్చిన.. అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు ఆశించి భంగపడిన నేతలకు టికెట్లు ఇచ్చే పనిలో బీఆర్ఎస్ నిమగ్నమైంది. ఇప్పటికే పలువురు ఎంపీ అభ్యర్థులను ప్రకటించిన బీఆర్ఎస్.. తాజాగా మరో రెండు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. నాగర్ కర్నూల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మెదక్ నుంచి మాజీ ఐఏఎస్ అధికారి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డికి టిక్కెట్లు ఖరారు చేశారు. ఈ ఇద్దరిలో ఒకరు ఐపీఎస్‌గా.. మరొకరు ఐఏఎస్‌గా పనిచేసిన వారు. ఇద్దరూ వారి వారి వృత్తుల్లో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నవారే. ప్రవీణ్ కుమార్ వీఆర్ఎస్ తీసుకుని రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. బీఎస్పీలో చేరిన ఆయన్ను తెలంగాణ అధ్యక్ష పదవి కూడా వరించింది. అయితే.. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో పొత్తు విషయంలో నెలకొన్న విబేధాలతో బీఎస్పీకి రాజీనామా చేసి.. కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మొదట్నుంచీ నాగర్‌కర్నూలు నుంచి పోటీచేయాలని భావించారు.. అనుకున్నట్లుగానే ఆయనకే టికెట్ దక్కింది. మెదక్ సీటు విషయానికొస్తే.. మొదట ఒంటేరు ప్రతాప్ రెడ్డిని ఫైనల్ చేసినట్లు వార్తలు వచ్చాయి. ఇక మిగిలింది అధికారిక ప్రకటనే అని కూడా టాక్ నడిచింది. ఒంటేరు స్థానంలో వెంకట్రామిరెడ్డిని ప్రకటించేసింది. ఉమ్మడి మెదక్ జిల్లాతో ఈయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. ఉమ్మడి మెదక్‌కు కలెక్టర్‌గా, ఇంచార్జీ కలెక్టర్‌గా కూడా పనిచేసిన అనుభవం ఉంది. దీంతోపాటు కేసీఆర్‌కు అత్యంత ఆప్తుడిగా కూడా ప్రత్యేక గుర్తింపు ఉంది. మరోవైపు.. వెంకట్రామిరెడ్డికి టికెట్ దక్కడంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కీలక పాత్ర పోషించినట్లుగా తెలుస్తోంది. ఇదే స్థానం నుంచి బీజేపీ నుంచి మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు పోటీ చేస్తుండగా.. కాంగ్రెస్ నుంచి ఎవరనే విషయం ఇంకా తేలలేదు. ఇప్పటి వరకూ అభ్యర్థుల జాబితా ఇలావుంది. చేవెళ్ల : కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాబాద్, వరంగల్ : డాక్టర్ కడియం కావ్య, మల్కాజ్‌గిరి : రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ : ఆత్రం సక్కు, జహీరాబాద్ : గాలి అనిల్ కుమార్, నిజామాబాద్ : బాజిరెడ్డి గోవర్ధన్, కరీంనగర్ : బోయినిపల్లి వినోద్ కుమార్, పెద్దపల్లి : కొప్పుల ఈశ్వర్, మహబూబ్ నగర్ : మన్నె శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం : నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ : మాలోత్ కవిత, మెదక్ : వెంకట్రామిరెడ్డి
నాగర్ కర్నూలు : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లు పోటీ చేస్తున్నారు. నల్లగొండ,భువనగిరి,సికింద్రాబాద్, హైదరాబాద్ అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది.

## విద్యార్థుల జీవితాలతో డ్రగ్స్ ముఠా చెలగాటం

తరంగాలు-జగిత్యాల,



యువత జీవితాలను నాశనం చేస్తున్న డ్రగ్స్ వినియోగం అంతకంతకూ వ్యాపిస్తూనే ఉంది. కొన్ని ముఠాలు రహస్యంగా ఈ చీకటి దందాని నడిపిస్తూనే ఉన్నాయి. తమ జేబులు నింపుకోవడం కోసం విద్యార్థుల జీవితాలతో డ్రగ్స్ ముఠాలు చెలగాటమాడుతున్నాయి. వారిని మత్తుకి బానిసలు చేసి జీవితాలను నాశనం చేస్తున్నాయి. చివరికి మైనర్లను సైతం మత్తుకు బానిసలుగా మార్చుతున్నాయి. మాయమాటలతో పిల్లలను డ్రగ్ రాకెట్‌లోకి లాగి, వారి చేత అసభ్యకరమైన పనులకు పాల్పడేలా పురిగొల్పుతున్నాయి. ఇలాంటి షాకింగ్ ఘటన తాజాగా జగిత్యాలలో వెలుగు చూసింది. ఓ తండ్రి చేసిన ఫిర్యాదుతో ఒళ్లు గగుర్పొడిచే ఈ డ్రగ్స్ బాగోతం బయటపడింది. జగిత్యాలలో పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని కొన్ని రోజుల నుంచి వింతవింతగా ప్రవర్తించడం మొదలుపెట్టింది. మొదట్లో ఈ విషయాన్ని

## సుప్రీంకోర్టులో కవితకు ఎదురుదెబ్బ

(మొదటి తరువాయి)
ధర్మాసనం ముందు విచారణ జరిగింది. కవిత తరపున కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. కాగా.. ఈడీ అరెస్టును సవాల్ చేస్తూ కవిత పిటిషన్ దాఖలు చేశారు. క్రిమినల్ ప్రొసీడింగ్స్ క్వాష్ చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలైంది. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై ఇవాళ విచారణ జరిగింది. ఇదే కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను సైతం ఈడీ అరెస్టు చేసింది. కేజ్రీవాల్ అరెస్ట్ పై అత్యవసర విచారణకి సుప్రీంకోర్టు అంగీకరించింది.

## పోలీస్ అధికారిపై ఫోక్సో కేసు

(మొదటి తరువాయి)
భూపాలపల్లి జిల్లాకు బదిలీపై వెళ్లిన అధికారి ఇంకా మహిళతోనే సన్నిహిత సంబంధం కొనసాగిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో సదరు మహిళ కూతురిపై కన్నేసిన పోలీస్ అధికారి లైంగిక దాడికి యత్నించినట్లు ఇటీవల కేయూ పీఎస్‌లో బాలిక తల్లి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. గురువారం సదరు అధికారిపై లైంగికదాడికి యత్నం, ఫోక్స్ కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ఈ విషయమై కేయూ సీఐని వివరణ కోరగా నిజమే అని చెప్పారు. కేయూ పీఎస్‌లో కేసు నమోదు అయిందని, కస్టడీలో ఉన్నాడని చెప్పారు. రహస్యంగా విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

## కుక్కల దాడిలో గాయపడ్డ చిన్నారి మృతి

(మొదటి తరువాయి)
అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం ప్రాణాలు కోల్పోయింది శాన్వి. దీంతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, కుక్కలను తరిమేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు అమర్ సింగ్ మొర పెట్టుకున్నాడు. పెంబి మండల పరిధిలోని పలు గ్రామాల్లో కుక్కల దాడులు విపరీతంగా పెరిగిపోయాయని స్థానికులు పేర్కొన్నారు. దీంతో పిల్లలు, వృద్ధుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు.

## రెవిన్యూ అధికారుల వేధింపులతో రైతు బలవన్మరణం

తరంగాలు-జనగామ,
జనగామ జిల్లాలో రెవెన్యూ అధికారుల వేధింపులకు ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన బచ్చన్నపేట మండలం పడమటి కేశవాపురం గ్రామంలో చోటు చేసుకుంది. పడమటి కేశవపురం గ్రామానికి చెందిన రైతు రఘుపతి తన ఎకరం భూమి రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. రిజిస్ట్రేషన్ కోసం సీనియర్ అసిస్టెంట్ సుమన్, సర్వేయర్ రవీందర్ కలిసి రూ. 4 లక్షలు వసూళ్లు చేశారు. రైతు రఘుపతి నుంచి రూ. 4 లక్షలు తీసుకొని రెండేండ్లు గడుస్తున్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేయలేదు. అప్పుగా డబ్బులు తెచ్చానని, తిరిగి ఇవ్వాలని బాధిత రైతు అధికారులను పలుమార్లు వేడుకున్నాడు. ఇద్దరు అధికారులు డబ్బులు ఇవ్వకుండా వేధింపులకు గురి చేశారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన రైతు రఘుపతి తన వ్యవసాయ పొలం వద్ద ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రైతు కుటుంబ సభ్యులు డెడ్‌బాడీతో బచ్చన్నపేట ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. పోలీసులు వచ్చి వారిని సముదాయించారు. అధికారులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## రైతుల గోడు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

### -మండిపడ్డ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

యాదాద్రి,తరంగాలు : కాంగ్రెస్ మంత్రులకు రైతుల గోడు వినే సమయం లేదని.. అక్రమంగా మామూళ్లు వసులు చేయడంలో వారు అరితేరారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో కరువు ఉన్న మాట వాస్తవమేనని చెప్పారు. నల్గొండ జిల్లాలోనే పెద్ద సంఖ్యలో వ్యవసాయ భూములు సాగు నీరు అందక ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. లో ఓల్టేజ్ కారణంగా వ్యవసాయ మోటార్లు కాలిపోయి రైతులకు వేల రూపాయల నష్టం కలగచేస్తున్నాయని చెప్పారు. ఒక్కో మోటార్ రిపేర్‌కు సుమారు వారం రోజులు పట్టడంతో మోటార్ బిగించే లోపే పూర్తి పంట ఎండిపోతుందని అన్నారు. నల్గొండ జిల్లా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి రైతుల దుస్థితి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రైతుల దగ్గరికి మంత్రి రావాలంటేనే భయపడుతున్నారన్నారు. ఎక్కడ రైతు బంధు గురించి రైతులు నిలాదిస్తారోనని ఆయన రావడం లేదని చెప్పారు.

# కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ ముఠా అరెస్ట్




తరంగాలు-హైదరాబాద్
కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్న ముఠా గుట్టును ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ లాలాపేట్‌లో కేటుగాళ్లు నిబంధనలకు విరుద్ధంగా కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్నారనే సమచారంతో ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆ ముఠా స్థావరాలపై దాడులు చేశారు. అల్లం, వెల్లుల్లి తయారీలో వాల్ పెయింటింగ్స్ లో వాడే కెమికల్స్ కలిపి జింజర్ గార్లిక్ వాడుతున్నారని గుర్తించారు. అల్లం వెల్లుల్లి పేస్ట్ నిలువ ఉండటానికి హానికారక టైటనీయం డయా క్సైడ్, జాంతం గమ్ వాడుతున్నారని గుర్తించారు. ఈ తనిఖీల్లో 1300ల కేజీల అల్లం, వెల్లుల్లి పేస్ట్, 20 కేజీల టైటానీయం డయా క్సైడ్, జాంతం గమ్ ని పోలీసులు సీజ్ చేశారు. సీజ్ చేసిన జింజర్ గార్లిక్ పేస్ట్, కెమికల్స్ విలువ రూ. 1 లక్ష 70వేలు ఉంటుందని అంచనా వేశారు. కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రం నిర్వాహకుడు నీలా వెంకటేశ్వర్లును అరెస్ట్ చేసి.. కంపెనీ సీజ్ చేశామన్నారు. నిందితుడిపై గతంలో లాలాపేట్ పోలీస్ స్టేషన్ లో కేసులు ఉన్నట్లు గుర్తించారు.



# భూటాన్ చేరుకున్న ప్రధాని మోడి

### -రెండ్రోజులు పర్యటనలో ద్వైపాక్షిక సంబంధాలపై చర్చ

తరంగాలు-న్యూఢిల్లీ,



:రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం భూటాన్ వెళ్లారు. గురువారమే పీఎం మోదీ భూటాన్ వెళ్లాల్సి ఉండగా ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా పర్యటన వాయిదా పడింది. పారో విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని మోదీకి భూటాన్ ప్రధాని షెరింగ్ టోబ్గే స్వాగతం పలికారు. భారత్-భూటాన్ భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసే లక్ష్యంతో తాను ఈ పర్యటనకు వెళ్తున్నట్లు మోదీ ఎక్స్ లో ట్వీట్ చేశారు. భూటాన్ రాజు మెజెస్టి, ప్రధాన మంత్రి షెరింగ్ టోబ్గేతో చర్చల కోసం ఎదురుచూస్తున్నట్లు ట్వీట్ లో పేర్కొన్నారు. భారత్‌లో త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఎలక్షన్లకు ముందు భూటాన్ పర్యటనను ప్రధాని మోదీ తన చివరి విదేశీ పర్యటనగా భావిస్తున్నారు. ద్వైపాక్షిక అంశాలపై ముఖ్యంగా చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇరు దేశాల ప్రజల ప్రయోజనం కోసం అనుకూలమైన భాగస్వామ్యాన్ని అందించడం ఈ పర్యటన ప్రధాన లక్ష్యం అని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.



# ఎపసిని అమెరికాలో తయారు చేస్తా

### -మరోమారు మాటలు పేల్చిన కెఏ పాల్

తరంగాలు-విజయవాడ,
:ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో.. ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ దూకుడు పెంచారు. తన మాటల తూటాలకు మరింత పదును పెట్టారు. అధికార, ప్రతిపక్ష పార్టీలపై విమర్శలు గుప్పిస్తూనే.. తనదైన హామీలు ఇస్తున్నారు. ఇప్పుడు తాజాగా ఆయన మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్ ను అమెరికా చేసే సత్తా తనకు మాత్రమే ఉందన్నారు. ఏపీలో అవినీతి రాజ్యమేలుతోందని ఆరోపించారు. విశాఖపట్నంలో దొరికిన డ్రగ్స్‌పై సీబీఐ నిష్పక్షపాతంగా విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ నుంచి తెలంగాణకు, విశాఖ నుంచి ఒడిశాకు డ్రగ్స్ వెళ్తున్నాయని వ్యాఖ్యానించారు. ఏపీని అమెరికాలా మారుస్తానని



ఉద్ఘాటించిన ఆయన.. ఏపీ, తెలంగాణతో పాటు యావత్ భారతదేశాన్ని కాపాడే సత్తా ఒక్క కేఏ పాల్‌కే ఉందని నొక్కి చెప్పారు. వైజాగ్ స్టీల్ఎ÷-లాంట్‌ను కాపాడుకోవడం కోసం కోర్టులో కేసు వేసి పోరాడుతున్నానని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని దోచుకున్న దోపిడీదారులను జైల్లో వేసే దమ్ము తనకే ఉందని చెప్పుకొచ్చారు. టైం లేదని, నామినేషన్ వేయాల్సిన అవసరం లేదని తాను చెప్పినా.. సినీ నటుడు బాబు మోహన్ వరంగల్‌లో నామినేషన్ వేశారన్నారు. విశాఖపట్నం నుంచి తనను ఎంపీగా గెలిపించాలని కోరారు. రూ.5 లక్షల కోట్లు అప్పు చేసిన చంద్రబాబు , జగన్‌లకు ఓటు వేస్తారా? అభివృద్ధి చేస్తానన్న తనకు ఓటు వేస్తారో ప్రజలే తేల్చుకోవాలని చెప్పుకొచ్చారు. అంతకుముందు సైతం.. ఏపీ ప్రభుత్వం చేసిన అప్పులన్నింటిని తాను తీరుస్తానని, తన పార్టీని గెలిపిస్తే రూ. 50 లక్షల కోట్లు తీసుకొచ్చి ఏపీని అభివృద్ధి చేస్తానని కేఏ పాల్ హామీ ఇచ్చారు. రూ.5లక్షల కోట్లు అప్పు చేసిన జగన్ కావాలా? అధికారికంగా రూ.5 లక్షల కోట్లను దానం చేసే కేఏ పాల్ కావాలా? అని ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అదాని, అంబానీలను మిలియనీర్లను చేసిందని.. మోదీ ప్రధాని అయ్యాక వాళ్లు దేశాన్ని అమ్మేశారని ఆరోపణలు గుప్పించారు. అలాగే.. తన లైవ్ కవరేజీలు ఇవ్వకపోవడంపై మీడియాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను శపిస్తే.. మీడియా ఓనర్ల కుటుంబాలు నాశనం అయిపోతాయని హెచ్చరించారు

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# కేజ్రీవాల్ అరెస్ట్‌తో ఢిల్లీలో ఉత్కంఠ

### -ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలు రద్దు



దిల్లీ మద్యం కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు కావడంతో దేశ రాజధానిలో ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. శుక్రవారం దిల్లీ అసెంబ్లీ విడుదల చేసిన బులెటిన్‌లో సభను రద్దు చేయాలని స్పీకర్ ఆదేశించారు. మార్చి 27న ఉదయం 11 గంటలకు సభ తదుపరి సమావేశం జరుగుతుందని వెల్లడించారు. సీఎం అరెస్ట్ కారణంగా దిల్లీ అసెంబ్లీ సమావేశాలు రద్దయ్యాయి. మార్చి 16న దిల్లీ అసెంబ్లీలో మందుల కొరత, ఆసుపత్రులు, మొహల్లా క్లినిక్‌లలో వైద్య పరీక్షలు చేయకపోవడం వంటి సమస్యలను పరిష్కరించేందుకు తీర్మానం చేశారు. వారం రోజుల్లోగా సమస్యను పరిష్కరించాలని మార్చి 22న జరిగే తదుపరి సమావేశంలో నివేదికను సమర్పించాలని ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్‌ను సభ ఆదేశించింది. సీఎం అరెస్టుకు వ్యతిరేకంగా ఆప్ నేతలు, మద్దతుదారులు డీడీయూ మార్గ్‌లోని పార్టీ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. మధ్యంతర రక్షణ కోసం కేజ్రీవాల్ చేసిన అభ్యర్థనను దిల్లీ హైకోర్టు తిరస్కరించింది. దీంతో విచారణకు ఈడీ సిద్ధమైంది. సుదీర్ఘ విచారణ అనంతరం కేజ్రీవాల్ ను ఈడీ అధికారులు అరెస్టు చేశారు. గురువారం రాత్రి తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించి అత్యవసర విచారణను కోరారు. అవినీతికి వ్యతిరేకంగా అన్నా హజారే ఉద్యమంలోంచి పుట్టిన పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీ. అతి తక్కువ సమయంలోనే దేశ రాజధాని దిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో పాటు పంజాబ్ లోనూ పాగా వేసింది. అంతే కాదండోయ్.. జాతీయ పార్టీ హోదానూ కైవసం చేసుకుంది. అవినీతి వ్యతిరేక ఉద్యమంతో ఎంత వేగంగా ప్రజలను ఆకట్టుకుందో అంతే వేగంగా అవినీతి ఆరోపణల్లో ఆ పార్టీ కూరుకుపోవడం దేశ రాజకీయాల్లో సంచలనంగా మారింది.

## కేజ్రీవాల్ అరెస్ట్‌తో ఆప్‌ను నడిపేదెవరు?

### -పార్టీలో ప్రధాన చర్చగా ఢిల్లీ పీఠం



ఆప్‌ను నడిపించేదెవరు అన్న ప్రశ్న ఇప్పుడు ఉదయిస్తోంది. కేజ్రీవాల్ అరెస్ట్‌తో ఆ పార్టీని ముందుకు తీసుకుని వెళ్లేదెవరని చర్చ సాగుతోంది. అలాగే ఢిల్లీ సిఎంగా ఎవరుంటారన్నది కూడా ఆ పార్టీలో ప్రధాన సమస్యగా మారనుంది. మనీష్ సిసోడియా జైలుకు వెళ్లిన తర్వాత ఢిల్లీ ప్రభుత్వంలో అతిషి కీలక నేతగా మారారు. ఓ విధంగా చెప్పాలంటే పార్టీలో ఆమె నెంబర్ టూ అయ్యారు. రాఘవ్ చద్దా గోపాల్ రాయ్, సౌరభ్ భరద్వాజ్ వంటి నేతలు ప్రస్తుతం ఆప్‌లో ముఖ్య నేతలుగా ఉన్నారు. గోపాల్ రాయ్ కేజ్రీవాల్‌కు అత్యంత నమ్మకస్తునిగా ఉన్నారు. కేజ్రీవాల్ ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో జైలుకు వెళితే ఆప్ పరిస్థితి ఎలా ఉండబోతుందనే చర్చ ప్రస్తుతం జరుగుతోంది. కేజ్రీవాల్ అరెస్ట్‌పై న్యాయ పోరాటానికి ఆ పార్టీ సిద్ధమైంది. కోర్టు ఈ కేసులో ఎలాంటి తీర్పునిస్తుందనే తెలియాల్సి ఉంది. ముందుగా సత్యేందర్ జైన్‌ను, ఆ తర్వాత మనీష్ సిసోడియాను, ఇప్పుడు కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేసింది. సరిగ్గా లోక్‌సభ ఎన్నికల వేళ కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం ద్వారా ఆ పార్టీ శ్రేణులు డీలా పడేలా చేయాలనే బీజేపీ వ్యూహం ఉందనే అనే అనుమానాలు ఉన్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ ఈసారి ఎన్నికల్లో ఇండియా కూటమిలో ప్రధాన భాగస్వామిగా ఉంది. ఢిల్లీ, పంజాబ్, గుజరాత్, గోవా, హర్యానా, అస్సాంలోనూ పోటీ చేయాలని ఆప్ నిర్ణయించింది. కేజ్రీవాల్‌ను అరెస్టు చేస్తారనే ప్రచారం దాదాపుగా ఏడాదిగా ఉండగా.. సరిగ్గా లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి ఆమ్ ఆద్మీ పార్టీ ఎన్నికలకు సన్నద్ధం అవుతున్న వేళ అరెస్టు చేయడం వెనుక బీజేపీ రాజకీయ కుట్ర ఉన్నదని ఆప్ నేతలు ఆరోపిస్తున్నారు. పార్టీని నడిపించేది ఎవరు అమ్ ఆద్మీ పార్టీకి కేజ్రీవాలే కన్వీనర్. ఆయనే స్టార్ క్యాంపెయినర్. ఆయన అరెస్టు పార్టీకి పెద్ద దెబ్బ. కేజ్రీవాల్ అరెస్టుతో ఆయన స్థానంలో ఆయన భార్య సునీత పార్టీ పగ్గాలు అందుకుంటారనే ప్రచారం ఉంది. పంజాబ్ సీఎం భగవంత్ మాన్, ఢిల్లీ మంత్రి ఆతిశీ పేర్లు కూడా వినిపిస్తున్నాయి.

## అరెస్ట్‌పై సుప్రీంలో కేజ్రీవాల్ కేసు ఉపసంహరణ

దిల్లీ మద్యం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తనను అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలును ఉపసంహరించుకున్నారు. మనీలాండరింగ్ విచారణకు సంబంధించి కేజ్రీవాల్ దాఖలు చేసిన వ్యాజ్యాన్ని విచారించేందుకు జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ప్రత్యేక సుప్రీంకోర్టు ధర్మాసనం అంగీకరించింది. ఈ విచారణ.. ట్రయల్ కోర్టులో రిమాండ్ ప్రొసీడింగ్స్‌తో క్లాష్ అవుతుందని సీఎం తరఫు న్యాయవాదులు అత్యున్నత న్యాయస్థానానికి తెలిపారు. అందువల్ల పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు అనుమతించాలని కోరారు. మరోవైపు కేజ్రీవాల్ కుటుంబాన్ని గృహ నిర్బంధంలో ఉంచినట్లు ఆమ్ ఆద్మీ పార్టీ నేత, దిల్లీ మంత్రి గోపాల్ రాయ్ అన్నారు. సీఎం కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న తమను అడ్డుకుంటున్నారని చెప్పారు. వారిని గృహనిర్బంధంలో ఉంచారని, ఏ చట్టం ప్రకారం తనను అడ్డుకుంటున్నారో చెప్పాలని పోలీస్ అధికారులను ప్రశ్నించారు. గతంలోనూ రాజకీయాలలో అరెస్టులు జరిగాయని.. కానీ ఇలా ఎన్నడూ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 'సిట్టింగ్ సీఎంను కేంద్ర ప్రభుత్వం అరెస్టు చేయడం ఇదే తొలిసారి. జార్ఖండ్ ముఖ్యమంత్రి కూడా అరెస్టుకు ముందే రాజీనామా చేశారు. దేశ చరిత్రలో లోక్‌సభ ఎన్నికల ప్రకటన తర్వాత సీఎం అరెస్టు అవడం ఇదే తొలిసారి. జాతీయ పార్టీ జాతీయ కన్వీనర్‌ను అరెస్టు చేశారు. అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు బీజేపీ రాజకీయ కుట్ర. జెడ్‌ప్లస్ కేటగిరీ ఉన్న కేజ్రీవాల్‌కు భద్రత గురించి ఆందోళన చెందుతున్నాం.'

## అవినీతి వ్యతిరేకతతో అందలం ఎక్కిన కేజ్రీ

జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్‌కు జరిగిన అవమానమే ఇప్పుడు ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు జరిగింది. జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ కూడా ఓ కేసులో ఇడి అరెస్ట్ చేయడంతో సిఎం పదవి కోల్పోయారు. ఆయన ముందే మేల్కొని..ఎన్‌డిఎలో చేరివుంటే ముప్పు తప్పేది. అసోం సిఎం హిమంత బిశ్వ శర్మను అడిగివుంటే సలహా ఇచ్చివుండేవారేమో... అలాకాకుండా ఎవరికి వారు మోడీని ఢీకొంటామంటే..ఏదో ఒక అవినీతి కేసులో అరెస్ట్ కాక తప్పదని హేమంత్ సోరెన్, కేజ్రీవాల్‌ల విషయంలో స్పష్టమయ్యింది. కేజ్రీవాల్‌కు కూడా లిక్కర్ కేసు మెడకు చుట్టుకుంది. అన్నా హజారే స్ఫూర్తితో అవినీతి రహిత పాలన అంటూ ఓ అలలా దూసుకు వచ్చిన కేజ్రీవాల్ అవినీతి చట్రంలో ఇరుక్కుపోవడం దారుణం కాక మరోటి కాదు. అవినీతికి వ్యతిరేకంగా.. సుపరిపాలన అందిచడమే లక్ష్యంగా.. అన్నాహజారే ఉద్యమంలోంచి పుట్టిన పార్టీగా దేశ ప్రజల దృష్టిలో ఆకట్టుకుంది. చీపురు గుర్తు ఊడ్చేస్తుందని భావించారు. సామాన్యుడి పార్టీగా అవతరించి దేశ రాజకీయాల్లో సంచలనాలు సృష్టించింది ఆమ్ ఆద్మీ పార్టీ. ఢిల్లీలో మూడుసార్లు అధికారంలోకి వచ్చి పట్టు సాధించిన తర్వాత పంజాబ్‌లో అనూహ్య విజయం సాధించి అధికారాన్ని దక్కించుకుంది. ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో 12.92 శాతం ఓట్లు, ఐదు ఎమ్మెల్యేలను గెలిచి బీజేపీకి సవాల్ విసిరే స్థాయికి చేరింది. గోవాలో గణనీయ ఫలితాలను అందుకున్నది. జాతీయ పార్టీగా గుర్తింపు సాధించి బీజేపీ, కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయ రాజకీయశక్తిగా ఎదిగే ప్రయత్నాల్లో ఉంది. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీలో బీజేపీకి ఆమ్ ఆద్మీ పార్టీ కొరకరాని కొయ్యగా మారిపోయింది. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని ఢిల్లీలో చిత్తుగా ఓడించింది. ఈ నేపథ్యంలో ఆమ్‌ఆద్మీ పార్టీని బీజేపీ పెద్దలు లక్ష్యంగా చేసుకున్నారనే వాదన బలంగా వినిపిస్తున్నది. ఆప్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసే దిశగానే కేంద్రంలోని పెద్దలు పావులు కదుపుతున్నారని, ఈ దిశగానే దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తున్నారనే ఆరోపణ ఉంది. అయితే ఇవన్నీ ఒక ఎత్తయితే ఆప్ ఏర్పడ్డ తరవాత ఢిల్లీలో,పంజాబ్‌లో చరిత్ర సృష్టించారు. అతి తక్కువ సమయంలో దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. దేశం మొత్తం పార్టీని విస్తరించేందుకు ఆప్ అధినేత కేజ్రీవాల్ అడుగులు వేస్తూ వచ్చారు. ప్రాంతీయ పార్టీగా ప్రారంభమై.. తక్కువ కాలంలో జాతీయపార్టీగా ఎదిగింది. పంజాబ్‌లోనూ అధికారం చేపట్టింది. అవినీతి వ్యతిరేక ఉద్యమంతో ఎంత వేగంగా ప్రజలను ఆకట్టుకుందో.. అంతే వేగంగా అవినీతి ఆరోపణల్లో ఆ పార్టీ కూరుకుపోయింది. అథఃపాతాళానికి పోయిందనే చెప్పాలి. నిక్కచ్చిగా ఉండివుంటే కేజ్రీవాల్ ప్రత్యామ్నాయ నేతగా ఎదిగి ఉండేవారు. ఎన్‌డిఎలో చేరినా మంచి అవకాశాలు ఉండేవి. కానీ మొండితనం, ఎవరు చెప్పినా వినని తత్వం, కాంగ్రెస్ పంచన చేరడం వంటివి కూడా ఆయనకు ఓ రకంగా మైనస్‌గా మారాయనే చెప్పాలి. ఇకపోతే లిక్కర్ కేసుతో పాటు, పలు కేసుల్లో ప్రస్తుతం ఆప్ సీనియర్ నేతలంతా జైల్లో ఉన్నారు. పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ పరిస్థితి కూడా అక్కడికే దారితీసింది. లిక్కర్ కేసులో ఇప్పటి వరకు ఇడి సమన్లను ఖాతరు చేయకుండా వచ్చారు. అనూహ్యంగా హైకోర్టు అరెస్టును అడ్డుకోలేమంటూ ఉత్తర్వులు ఇవ్వడంతో గురువారం రాత్రి కేజ్రీవాల్‌ను ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అరెస్ట్ చేసింది. న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టిన తరవాత రిమాండ్ విధిస్తే జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి తప్పకపోచ్చు. ఈడీ అరెస్ట్ నుంచి ఉపశమనం పొందేందుకు కేజ్రీవాల్ చివరి వరకు ప్రయత్నించారు. 9 సార్లు దర్యాప్తు సంస్థ సమన్లు జారీ చేసినా విచారణకు హాజరుకాలేదు. రాజకీయ కుట్రలో ఈడీ పావుగా మారిందని ఆప్ ఆరోపిస్తూ వస్తోంది. చివరికి అరెస్ట్ నుంచి రక్షణ కల్పించలేమని ఢిల్లీ హైకోర్టు తీర్పునిచ్చిన గంటల వ్యవధిలో ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారు. పలు కేసుల్లో ఆప్ కీలక నేతలు ఇప్పటికే అరెస్ట్ అయి ఏళ్ల తరబడి జైల్లోనే ఉన్నారు. ప్రస్తుతం ఆమ్ ఆద్మీ పార్టీలో అతిషి, రాఘవ్ చద్దా, గోపాల్ రాయ్, సౌరభ్ భరద్వాజ్‌తో సహా మరికొందరు నేతలు మాత్రమే గుర్తింపు గల ముఖాలుగా కనిపిస్తున్నాయి. అయితే ఢిల్లీలో మినహా దేశ వ్యాప్తంగా ప్రభావం చూపే నాయకులు అయితే పెద్దగా లేరనే చెప్పుకోవాలి. ఆప్ ఏర్పాటుకు అన్నా హజారే ఉద్యమంలోనే పునాది పడింది. అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్, కుమార్ విశ్వాస్ వంటివాళ్లు పార్టీ ఏర్పాటులో కీలక భూమిక పోషించారు. మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్, సంజయ్ సింగ్, సోమనాథ్ భారతి, అతిషి, రాఘవ్ చద్దా, సౌరభ్ భరద్వాజ్ వంటి నేతలు అరవింద్ కేజ్రీవాల్‌కు అండగా నిలిచారు. కుమార్ విశ్వాస్ లాంటి వారు వెనక్కి వెళ్లారు. దేశ ప్రజలు వీరిపై విశ్వాసం ఉంచారు. దీంతో ఆ పార్టీకి దేశ, విదేశాల నుంచి భారీగా నిధులు వచ్చాయి. ఫలితంగా ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్ వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చారు. అయితే పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ వ్యవహార శైలి, ఆయన విధానాలపట్ల అసంతృప్తితో కొందరు నేతలు పార్టీని వీడారు. ప్రశాంత్ భూషణ్, కుమార్ విశ్వాస్, జర్నలిస్ట్ అశుతోష్ వంటివారు పార్టీని వీడారు. ఆ తర్వాత ఆప్ అన్ని రాజకీయ పార్టీల వంటిదేననే అభిప్రాయం ప్రజల్లో బలంగా నాటుకుంది. అవినీతికి వ్యతిరేకంగా అడుగుల వేసినా చివరకు అన్నా హజారే కూడా ఆ పార్టీని ఈసడించుకున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ వెలుగులోకి రావడంతో ఆ పార్టీకి అది మాయని మచ్చగా మారింది. ఇప్పుడు అన్నా హజారే అండ కూడా ఆపార్టీకి కానీ, కేజ్రీవాల్‌కు కాని లేదు. అవినీతి వ్యతిరేక ఉద్యమంతో బలంగా ఎదిగిన ఆప్.. అవే అవినీతి ఆరోపణల్లో కూరుకుపోవడం దారుణం కాక మరోటి కాదు. అవినీతి ఆరోపణలతో మొదట సోమనాథ్ భారతిని, ఆ తర్వాత సత్యేందర్ జైన్ జైలుకు వెళ్లారు. ఆ తర్వాత ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో అరవింద్ కేజ్రీవాల్ కుడిభుజంగా ఉన్న మనీష్ సిసోడియా తీహార్ జైలులో ఉన్నారు. ప్రస్తుతం అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. ఈ క్రమంలో ఓ రకంగా చెప్పాలంటే బిజెపి వ్యూహం ప్రకారం పావులు కదిపిందనే చెప్పాలి.

## కేజ్రీవాల్ అరెస్ట్ చరిత్రలో చీకటిరోజు

### -విపక్షాలను లేకుండా చేయాలనే కుట్ర
### -మాజీ సిఎం కెసిఆర్ విమర్శలు

దిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టు రాజకీయ ప్రేరేపితమని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. ఆయన అరెస్టు..దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజుగా అభివర్ణిం చారు. ప్రతిపక్షాలను లేకుండా చేయాలనే ఏకైక లక్ష్యంతో భాజపా పనిచేస్తోందని విమర్శించారు. హేమంత్ సోరెన్, కవిత అరెస్టులు ఇందుకు నిదర్శనమన్నారు. ఈడీ, సీబీఐ, ఐటీలను కేంద్రం పావులుగా వాడుకుంటోందని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటి చర్యలను భారాస తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. అక్రమ కేసులను వెనక్కి తీసుకొని, అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మద్యం విధానంతో ముడిపడిన మనీలాండరింగ్ కేసులో అరవింద్ కేజ్రీవాల్‌ను గురువారం రాత్రి ఆయన అధికార నివాసంలో ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో దర్యాప్తు సంస్థ చేపట్టిన ఈ చర్యను ఆప్ నేతలతో పాటు విపక్షాలు తీవ్రంగా ఖండించాయి.

## దేశసేవకే నా జీవితం అంకితం

### -కోర్టుకు వెళుతూ కేజ్రీవాల్ వ్యాఖ్య

ఈ దేశానికి సేవ చేసేందుకు నా జీవితం అంకితం చేశానని తన అరెస్టుపై కేజ్రీవాల్ తొలిసారిగా స్పందించారు. జైల్లో ఉన్నా బయట ఉన్నా అది కొనసాగిస్తానని కోర్టు హాలుకు వెళ్తూ ఆయన మీడియాతో అన్నారు. తనపై మోపిన నిందను తొలగిస్తానని అన్నారు. సీఎం అరెస్టుతో దిల్లీ రాజకీయం వేడెక్కింది. ఈ కేసులో ఆయనకు రిమాండ్ విధించినా జైలు నుంచే పాలన కొనసాగిస్తారని ఇప్పటికే ఆప్ నేతలు వెల్లడించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కేజ్రీవాల్‌పై దిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. అయనను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని పిటిషనర్ కోరారు. కేజ్రీవాల్ ఓ వ్యక్తి కాదు.. సిద్ధాంతమని పంజాబ్ సీఎం భగవంత్ మాన్ పేర్కొన్నారు. ఆప్ శ్రేణులు ఆయన వెంటే ఉన్నాయని చెప్పారు. అరెస్టు నేపథ్యంలో ఆయన శుక్రవారం దిల్లీలోని కేజ్రీవాల్ నివాసానికి చేరుకుని మాట్లాడారు. అంతకుముందు ఆప్ నేతలు రో÷-డడెక్కారు. భాజపా కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. నిరసనలు చేపట్టిన మంత్రులు ఆతిశీ, సౌరభ్ భరద్వాజ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. సీఎం కుటుంబసభ్యులను గృహ నిర్బంధంలో ఉంచినట్లు దిల్లీ మంత్రి గోపాల్ రాయ్ ఆరోపించారు.

## లిక్కర్ స్కామ్‌లో కింగ్‌పిన్ కేజ్రీవాల్

(మొదటి తరువాయి)

గంటల్లోపు అతడిని జడ్జి ముందు హాజరుపరిచినట్టు ఈడీ పేర్కొంది. రిమాండ్ కోరుతూ దరఖాస్తు ఇచ్చామని, అన్ని నిబంధనలను పాటించి కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశామని ఈడీ అధికారులు కోర్టుకు వెల్లడించారు. కేజ్రీవాల్ అరెస్టుపై బంధువులకు కూడా సమాచారం అందించామని, అరెస్టుకు సంబంధించిన ఆధారాలను 28 పేజీల్లో రాతపూర్వకంగా అందజేశామని వివరించారు. అరెస్టు పంచనామా కూడా తమ వద్ద ఉందని ఈడీ తరపు న్యాయవాదులు కోర్టుకు వెల్లడించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్ కీలకమైన వ్యక్తి అని, కొందరు వ్యక్తులకు మేలు చేసేందుకు డబ్బులు అడిగారని రౌస్ అవెన్యూ కోర్టుకు ఈడీ వెల్లడించింది. అక్రమ మార్గంలో వచ్చిన ఈ డబ్బుని గోవా ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఉపయోగిం చిందని పేర్కొంది. మద్యం విధానం రూపకల్పనలో కేజ్రీవాల్‌కు ప్రత్యక్ష పాత్ర ఉందని, స్కామ్‌లో ప్రధాన వ్యక్తి ఆయనేనని తెలిపింది. ఇక ఈ కేసులోనే అరెస్టయిన ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం, ఆప్ నేత మనీష్ సిసోడియా బెయిల్ లభించలేదని న్యాయస్థానం దృష్టికి ఈడీ పేర్కొంది. ఈ కేసులో సహ నిందితురాలుగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వాంగ్మూలాన్ని కూడా తీసుకున్నామని ప్రస్తావించింది. ఆప్ మాజీ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ విజయ్ నాయర్ సీఎం అరవింద్ కేజ్రీవాల్ వద్ద పనిచేస్తున్నారని, కేజ్రీవాల్‌తో చాలా సన్నిహితంగా ఉండే విజయ్ నాయర్ మధ్యవర్తిగా వ్యవహరించాడని ఈడీ పేర్కొంది. సౌత్ గ్రూప్ నుంచి కేజ్రీవాల్ డబ్బు డిమాండ్ చేశారని, ఈ విషయాన్ని నిరూపించడానికి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని ఈడీ తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. రెండు పర్యాయాలు నగదు బదిలీ జరిగిందని వివరించారు. సౌత్ గ్రూప్‌కు లిక్కర్ పాలసీలో లబ్ది చేకూర్చేందుకు ముడుపులు తీసుకున్నారని వివరించారు. లిక్కర్ పాలసీ రూపకల్పనలో భాగంగా ఎమ్మెల్సీ కవితను కేజ్రీవాల్ కలిశారని, కలిసి పని చేద్దామంటూ కవితతో సీఎం కేజ్రీవాల్ చెప్పారని ఈడీ పేర్కొంది. విజయ్ నాయర్ అరవింద్ కేజ్రీవాల్ కోసం పనిచేశారని, గోవా ఎన్నికల సమయంలో రూ.45 కోట్లు చేతులు మారాయని కోర్టుకు ఈడీ వెల్లడించింది. ఈ కేసుకు సంబంధించిన ఆధారాలలో ఫోన్ రికార్డ్స్ కూడా ఉన్నాయని రౌస్ అవెన్యూ కోర్టుకు ఈడీ తెలిపింది. విజయ్ నాయర్‌కు సంబంధించిన కంపెనీ నుంచి ఆధారాలు సేకరించామని, రూ.45 కోట్లు హవాలా మార్గంలో తరలించినట్టు తేలిందని, పెద్ద మొత్తంలో నిధులు వివిధ వ్యక్తుల ద్వారా చేతులు మారాయని వివరించింది. మద్యం కుంభకోణం కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కీలక సూత్రధారి అని ఈడీ ఆరోపించింది. 'సౌత్ గ్రూప్' సంస్థకు, నిందితులకు మధ్య ఆయన మధ్యవర్తిగా వ్యవహరించారని పేర్కొంది. మద్యం కుంభకోణంలో అరవింద్ కేజ్రీవాల్ కింగ్‌పిన్. దిల్లీ ఎక్సైజ్ పాలసీ రూపకల్పన, అమలుకు 'సౌత్ గ్రూప్' సంస్థ నుంచి రూ.కోట్ల ముడుపులు అందుకున్నారు. పంజాబ్ ఎన్నికల కోసం ఆ సంస్థకు చెందిన కొందరు నిందితుల నుంచి రూ.100 కోట్లు డిమాండ్ చేశారు. రూ.45 కోట్ల ముడుపులను గోవా ఎన్నికల్లో ఉపయోగించారు.

## పల్లె దవాఖానలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

**-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
పల్లె దవాఖానలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్, కూసుమంచి మండలం జుజ్జులరావుపేట గ్రామంలోని పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. షుగర్, బి పి. వ్యాధిగ్రస్థులకు ప్రతి నెలా మందులు ఇవ్వాలన్నారు. పాము, కుక్క కాట్లకు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఇడిడి చార్ట్ ప్రదర్శించాలన్నారు. గర్భిణులకు అవసరమైన పరీక్షలు సమయానుసారం చేయించాలని ఆయన తెలిపారు. పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఇఇ వెంకట్ రెడ్డి, కూసుమంచి ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి , తహసీల్దార్ సురేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే కార్యక్రమాలను పరిశీలించిన

**- డి ఎం హెచ్ ఓ డాక్టర్ బి.కళావతి భాయ్**



**తరంగాలు /డోర్నకల్**
మహబూబాబాద్ జిల్లాలో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమాలను డి ఎం హెచ్ ఓ డాక్టర్ బి కళావతి భాయ్ పరిశీలించారు. డాక్టర్ అంబరీష,డాక్టర్ విజయ్ కుమార్, రవీందర్ రావు, ప్రసాద్ కృష్ణారావు, మంగమ్మ, కోఆర్డినేట్ వెంకటేష్వర రాజు, పురుషోత్తం , శ్రీనివాస్, రత్నకుమారి, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పరకాల రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్స్



**తరంగాలు /నడికూడ:**
శుక్రవారం రోజున నడికూడ మండలంలోని పోలింగ్ స్టేషన్లను పరకాల రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ డాక్టర్ కె నారాయణ నడికూడ తహసిల్దార్ జి నాగరాజు సందర్శించడం జరిగినది. అన్ని పోలింగ్ స్టేషన్లో మౌలిక సదుపాయాలను తనిఖీ చేయడం జరిగినది. పులిగిల్ల, చర్లపల్లి, నార్లపూర్, వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో సందర్శించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల తహసిల్దార్ జి నాగరాజు పరకాల తహసిల్దార్ ఏవి భాస్కర్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లావుడియా హేమా నాయక్ పాల్గొనడం జరిగింది.

## విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహక రించాలి


**- మిర్యాలగూడ టౌన్ -1ఏఈ వెంకట్ రెడ్డి , టౌన్ -2ఏఈ వెంకటేశ్వర్లు**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణ ప్రజలకు తెలియజేయడం ఏమనగా శనివారం రోజున మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మిర్యాలగూడ టౌన్ సబ్ స్టేషన్ నుండి టౌన్ 1 పరిధిలో గల 11 కెవి బంగారుగడ్డ ఫీడర్, 11 కెవి సీతారాంపురం ఫీడర్ లు మరియు టౌన్ 2 పరిధిలో గల 11 కెవి శాంతినగర్ ఫీడర్, 11 కె.వి అశోక్ నగర్ ఫీడర్లలో గల చెట్లు తొలగించుటకు ఎల్ సి తీసుకోబడును. దీనివలన బంగారుగడ్డ, సీతారాంపురం మరియు శాంతినగర్, సంతోష్ నగర్, అశోక్ నగర్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కనుక దయచేసి వినియోగదారులు సహకరించవలసినదిగా తెలియజేశారు.

## ఎన్ టీ ఆర్ కు భారత రత్న ఇవ్వాలి

**-ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఎంపీ లేఖ రాసిన నామ నాగేశ్వరరావు...**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న అవార్డును దివంగత ప్రముఖ సినీ నటుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు ప్రకటించి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని కోరుతూ ఇటీవల బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు రాసి లేఖను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ స్వీకరించినట్లు ఎంపీ నామకు తిరుగు సమాధానం అందింది. ఈ మేరకు ఎంపీ నామకు ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ప్రత్యేకించి లేఖ అందింది. ఎన్టీఆర్ కు భారత రత్న అవార్డ్ రావాలన్నది దేశ ప్రజల కోరిక అని, హృదయ పూర్వక భావన అని ఇటీవల మోడీకి రాసిన లేఖలో నామ కోరిన సంగతి తెలిసిందే. భారతీయ సినిమా రంగం తో పాటు మన దేశంలోని సామాజిక-రాజకీయ రంగాలలో విశిష్ట సేవలందించిన మహోన్నతమైన వ్యక్తి అయిన నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్ ) పేరును భారతరత్న అవార్డుకు సిఫార్సు చేయాలని లేఖ లో నామ పేర్కొన్నారు.

## హిందూ స్మశాన వాటికను ఆక్రమించి "ఇటుక బట్టి దందా"

**-జీ ఎస్ టి లేదు,ఇండస్ట్రీ బోర్డు లేదు**
**-ఇటుకలకు అక్రమంగా మట్టి తోలకం**






**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
వైరా తల్లాడ రోడ్ లో వైరా నది పక్కన హిందూ స్మశాన వాటిక ఉంది. స్మశాన వాటికను ఆక్రమించి అక్రమంగా ఇటుకల దందా యదేచ్చగా సాగిస్తున్నారు. నెలకు లక్షల రూపాయల్లో సాగుతున్న ఈ ఇటుక దందాకు ఇండస్ట్రీ బోర్డు లేదు, జీఎస్టీ బిల్లు లేదు, అయినా కానీ ఇష్టానుసారంగా అక్రమ మట్టి తోలుకొచ్చి పర్మిషన్ లేకుండా ఇటుకల దందా యదేచ్చగా సాగిస్తున్నారు. హిందూ స్మశాన వాటికలో ఇలాంటి అక్రమాలు జరుగుతున్నప్పటికిని అధికారులు ఎవరు పట్టించుకోని పరిస్థితి. ఎవరైనా మరణిస్తే ఎక్కడ దహన సంస్కారాలు చేయాలి అనేది ప్రజలకు మిస్టరీగా మారిపోయింది. ఇలాంటి అక్రమాలను ఆపటానికి అధికారులు ముందుకు రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. మరికొంత కథనముతో అతి త్వరలో మీ ముందుకు.

## క్షుద్ర పూజలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న గ్రామ ప్రజలు




**తరంగాలు/ పరకాల:**
హనుమకొండ జిల్లా పరకాల మండలం వెంకటాపూర్ గ్రామంలో ఆర్ఎంపి వైద్యుడు బొచ్చు సదన్ కుమార్ అను వ్యక్తి కుటుంబంతో కలిసి రెండు రోజుల క్రితం చుట్టాల ఇంటికి వెళ్లి ఈ రోజు ఉదయం తెల్లవారు జామున ఇంటికి వచ్చి చూసే సరికి మట్టి కుండలో ఆస్థికలు మరియు చాటతో క్షుద్ర పూజలు చేసిన అస్థికలను గుర్తించారు. ఊరిలో మేమంటే గిట్టని వారే మా పైన క్షుద్రపూజలు చేసి మమ్మల్ని చంపుతారానే ప్రాణ భయం ఉందంటూ బాధితుడి ఆవేదన వ్యక్తం తెలియచేశాడు. ఇదిలా ఉండగా మరో కుటుంబం ఇనుగాల రమేష్ అను వ్యక్తి పరకాల పట్టణంలో అద్దెకు నివాసముంటుండగా రమేష్ స్వగ్రామమైన వెంకటాపూర్ లో రమేష్ ఇంటి ముందు కూడా రెండు మట్టి కుండల్లో మనిషి ఆస్థికలు మరియు బియ్యం చాట వివిధ రాకలైన అలంకరణాలతో క్షుద్రపూజలు చేసినట్టు విషయం తెలుసుకుని వెళ్లి చూడగా నిజంగానే ఆస్థికలను ఇంటి ముందు చూసి ఒక కుటుంబం రెండు కుటుంబాలె కాకుండా గ్రామంలో ఒక్కసారే భయబ్రాంత వాతావరణం ఏర్పడుతుంది. పోలీస్ లు చొరవ తీసుకొని క్షుద్రపూజల పేరిట ప్రజలను భయపెడుతున్న వ్యక్తులకను గుర్తించాలని గ్రామస్థులు



## పార్లమెంట్ ఎలక్షన్ లో కాంగ్రెస్ దే ఘన విజయం

**- రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన్ రాష్ట్ర చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్...**





**తరంగాలు ప్రతినిధి/జనగామ**
స్థానిక కాంగ్రెస్ జిల్లా పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన్ రాష్ట్ర చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్ ఆధ్వర్యంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల లో కాంగ్రెస్ గెలుపు కోసం సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిద్దేశ్వర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం బిఆర్ఎస్ దుర్మార్గమైన పరిపాలనకు ప్రజలు చరమ గీతం పాడారని, తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం ఒక్కటే రాష్ట్ర బడ్జెట్లో ముంగేసిందని, ఏడు నుండి ఎనిమిది లక్షల కోట్ల అప్పు చేసిందన్నారు.గత ప్రభుత్వం పాలనలో గ్రామ పంచాయతీకి రావలసిన నిధులను గత పాలకులు రాకుండా ఆలస్యం చేశారని, దీంతో కొంతమంది సర్పంచులు వారి ఆస్తుల అమ్ముకోవడం, మహిళా సర్పంచులు అయితే వారి పుస్తెలు కూడా తాకట్టు పెట్టే పరిస్థితి ఏర్పడిందని, గ్రామ పంచాయతీలకు రావలసిన అన్ని నిధులను విడుదల చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని, వచ్చే పార్లమెంట్ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పార్టీ నాయకులతో, కార్యకర్తలతో ఉత్సాహాన్ని నింపడానికి సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు .కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని గ్యారెంటీలను వివరిస్తూ ప్రజల్లో దూసుకుపోతమన్నారు. రానున్నా 10, 15 రోజులలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన జిల్లాలో కూడా మహిళా సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న లోకల్ బాడీ ఎలక్షన్లోనూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన్ రాష్ట్ర చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్, జనగామ జిల్లా అధ్యక్షుడు విజయమనోహర్, బుట్రెడ్డి రాజిరెడ్డి, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిరా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సర్వల నర్సింగ రాజు, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి,జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, వంగాల మల్లారెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి,ఆలేటి సిద్దిరాములు,బొట్ల నర్సింగరావు, చెంచారపు కరుణాకర్ రెడ్డి, జనగామ మండల ఇంఛార్జి లింగాల నర్సిరెడ్డి, బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ నూకల బాల్ రెడ్డి, నర్మెట్ట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ రాజబోయిన లక్ష్మి నారాయణ, మాజీ మార్కెట్ ఛైర్మన్,మాసాపేట రవీందర్, జనగామ మండల నాయకులు బక్క శ్రీనివాస్, దాసరి శేఖర్,గాజే అనిల్,గొలుసుల దుర్గేష్, మచ్చ ప్రవీణ్, పర్వతాలు, లింగాల వెంకట రామిరెడ్డి, తోటే నరేందర్, రఘు గౌడ్, జనగామ పట్టణ మైనార్టీ సెల్ మహిళా అధ్యక్షురాలు మున్నిబేగం,బృంగి భాస్కర్, లింగాల ఘనపురం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత,మారబోయిన ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు
# చట్టం కమిషనర్లను నియమించాలి

**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసిన సమాచార హక్కు రక్షణ చట్టం ఉమ్మడి వరంగల్ జిల్లా సభ్యులు..**

తరంగాలు ప్రతినిధి/వరంగల్

సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 ఆధ్వర్యంలో రేవెన్యు శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలని కోరారు. కాంగ్రెస్ హయాంలో తీసుకొచ్చిన ఈ చట్టాన్ని మరింత పకడ్బందీగా అమలు చేస్తూ, చట్టాన్ని ప్రజలకి అవగాహన కల్పించే విధంగా చూడాలని కోరారు. అనంతరం సమాచార హక్కురక్షణ చట్టం డైరీని మంత్రికి అందజేశారు. ధరణి సమస్యలపై భవిష్యత్తులో తలెత్తే సమస్యలపై సమగ్రహ రిపోర్టు రేవెన్యు మంత్రి కి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ చెట్టబోయిన విద్యాసాగర్, ఉమ్మడి వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అమీర్, జనగాం జిల్లా ప్రెసిడెంట్ భూక్యలక్ష్మతి తదితరులు పాల్గొన్నారు.



## దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు



తరంగాలు/హైదరాబాద్,

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఆయన ఎన్నికను రద్దు చేయాలంటూ విజయా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి విచారణ చేపట్టారు. పిటిషనర్ తరపున సుంకర నరేశ్ వాదనలు వినిపించారు. ఎన్నికల్లో ఓటర్లను దానం నాగేందర్ ప్రలోభపెట్టారని కోర్టుకు ఆయన తెలిపారు. డబ్బులు పంచడంతో పోలీసు స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయని చెప్పారు. ఆయన సతీమణి పేరు మీద ఉన్న ఆస్తుల వివరాలను నామినేషన్ పత్రాల్లో పేర్కొనలేదన్నారు. దీనిపై వివరణ ఇవ్వాలంటూ దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే నెల 18కి వాయిదా వేసింది.

# కోలన్ క్యాన్సర్ అవగాహన కోసం గోడ పత్రిక ఆవిష్కరణ

**- డాక్టర్ కూరపాటి రాధిక రమేష్**

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

కోలోరెక్టల్ కాన్సర్ అవగాహన నెల మార్చ్ లో భాగంగా కోలన్ క్యాన్సర్ (పెద్ద ప్రేగు క్యాన్సర్) కు సంబంధించి ప్రజలలో అవగాహన కల్పించడం కోసం కూరపాటి హాస్పిటల్ యాజమాన్యం డా.కూరపాటి రాధిక,రమేష్ గోడ పత్రిక లని ఆవిష్కరించి,చైతన్య రథం ని ప్రారంభించడం జరిగింది.ఇందులో భాగంగా డాక్టర్ రమేష్ కూరపాటి మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో పెద్దపేగు కాన్సర్ కూడా ఒక మహమ్మారి లా వ్యాప్తి చెందింది.మలం లో రక్తం పడటం ని సాధారణ పైల్స్ గా భావించి నాటు వైద్యుల సలహాలు తీసుకోవడం లేటుగా గుర్తించడం,50 సంవత్సరాల వయసు పైబడిన వారిలో ఎక్కువ గా గుర్తించడం వలన కాన్సర్ బారిన పడాల్సి వస్తుంది.కావున మలం లో రక్తం పడటం ని ప్రారంభ దశలలో నే గుర్తించి డాక్టర్ యొక్క సలహాలు పొందటం వలన కాన్సర్ నుండి విముక్తి పొందవచ్చు అని తెలిపారు.అలాగే డాక్టర్ రాధిక మాట్లాడుతూ .. స్త్రీలలో కూడా ఇటువంటి ఇబ్బందులు ఉన్నాకూడా సిగ్గు బిడియం వలన తగిన సమయం లో డాక్టర్ సలహాలు తీసుకోకపోవడం వలన వ్యాధి బారిన పడాల్సి వస్తుంది.కావున ప్రారంభ దశ లోనే తగిన సలహాలు తీసుకోవాలని సూచించారు,వీటిని ముందుగా గుర్తించి తగిన చికిత్స తీసుకో గలిగితే కాన్సర్ బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయి అని వివరించారు. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.




## మాదిగల
# ఎదుగుదలను అడ్డుకున్నది కడియం శ్రీహరే

**-ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద క్రిష్ణ మాదిగ**

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్లో శుక్రవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ మీడియా సమావేశం నిర్వహించారు.మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ వరంగల్ బిడ్డ గా వరంగల్ జిల్లా కు చెందిన వాడిగా ఇక్కడ రాజకీయాల గురించి మాట్లాడుతాను ఉమ్మడి వరంగల్ జిల్లా లో మాదిగల రాజకీయ ఎదుగుదలను అడ్డుకున్నది కడియం శ్రీహరి 40 ఏళ్లుగా ఉమ్మడి వరంగల్ జిల్లా లో కడియం శ్రీహరి మాదిగ అని చెప్తూ రాజకీయంగా ఎదుగుతూ వచ్చారు.మాదిగ సామాజివర్గానికి చెందిన రాజకీయ నాయకులను వాడుకుంటూ ఈ స్థాయికి కడియం శ్రీహరి వచ్చారు.ఇప్పటివరకు ఏ ఒక్క మాదిగ బిడ్డను కడియం శ్రీహరి ఎదగనివ్వలేదు / ఎదగనివ్వడు.మాదిగల పేరు చెప్పుకొని కడియం శ్రీహరి రాజకీయంగా ఎంతో లబ్ధి పొందారు.తాటికొండ రాజయ్యను రాజకీయ కుట్రలతో కడియం శ్రీహరి మోసం చేశారు.తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్యకు మొదట గుర్తింపునిచ్చింది ఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీఎస్ నుండి ఉప ముఖ్యమంత్రి స్థాయికి తాటికొండ రాజ్యం ఎదగడం పట్ల మాదిగల అందరకి గర్వకారణం తాటికొండ రాజయ్యకు మళ్ళీ కెసిఆర్ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చేవారు కానీ కడియం శ్రీహరి వల్లనే రాజయ్యను భర్తరఫ్ చేశారు అని అన్నారు.



# నీటిని పొదుపు చేయడం మన బాద్యత

**-నీటిని దుర్వినియోగం చేయమని పిల్లలచే ప్రతిజ్ఞ చేయించిన..**
**- డాక్టర్ అనితా రెడ్డి...**



తరంగాలు ప్రతినిధి/హన్మకొండ

ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా అనురాగ్ హెల్పింగ్ సొసైటి ఆధ్వర్యంలో డాక్టర్ అనితా రెడ్డి హన్మకొండ బాలసముద్రంలోని ఆనంద నిలయం బాలికల హాస్టల్ నందు నీటి విలువ పై అవగాహన కల్పించారు.పిల్లలచే నీటిని పొదుపు గా వాడుతామని, దుర్వినియోగం చేయమని డాక్టర్ అనితా రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ మానవులు చేస్తున్న తప్పులకు భూగర్భజలాలు తక్కువ అవుతున్నాయని, అడవుల కొట్టి వేత,కాంక్రీటు యుగం ఇండ్లలో చెట్లు పెంచకపోవడం,పకృతిని నిర్లక్ష్యము చేయడం తో వర్షాలు తక్కువ పడుతున్నాయని,అవసరానికి మించి నీటిని వాడడం వృధా చేయడం తో కొన్ని చోట్ల నీటి కొనుక్కొని వాడవలసి వస్తుందని అన్నారు .ఇప్పడి కైనా దీనిపై దృష్టి పెట్టడం అవసరమని లేదంటే భవిష్యత్తులో నీటి ఎద్దడిని తట్టు కోవడం చాలా కష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, వార్డెన్ సుజాత పిల్లలు ,సిబ్బంది పాల్గొన్నారు.

## కోల్డ్ స్టోరేజ్లలో
# రైతుల మిర్చి బస్తాలను నిలువ చేసుకోవాలి

**-వరంగల్ జిల్లా డిఆర్ఓ కు వినతిపత్రం**
**-తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సోమడి శ్రీనివాస్**

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

రైతులు పండించిన మిర్చి పంటను మార్కెట్ కు తరలించి మిర్చి బస్తాలను కోల్డ్ స్టోరేజ్ లో నిలువ చేసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సోమిరెడ్డి శ్రీనివాస్ అన్నారు.తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆద్వర్యంలో శుక్రవారం వరంగల్ జిల్లా డిఆర్ఓ ని కలిసి మెమొరాండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ...వరంగల్ ఎనుమముల వ్యవసాయ మార్కెట్ కు తీసుకువచ్చిన మిర్చి పంటను ఈ మధ్యకాలంలో రైతుకు పూర్తిస్థాయిలో పండించిన మిర్చికి నాణ్యమైన ధర పలకకపోవడంతో, ఈ సంవత్సరం పండించిన పంటకు అనేక రకాల తెగులు సోకి దిగుబడి రాక రైతులు పెట్టిన పెట్టుబడి రాలేని పరిస్థితిలో ఉన్నారని, ఈలాంటి పరిస్థితులలో పండించిన పంటను అమ్మడానికి మార్కెట్ కు తీసుకొని రాగా,వ్యాపారస్తులు పంటకు ధర తగ్గించీ కొనుగోలు చేస్తున్నారని అన్నారు.రైతులకు సరియైన ధర రాకపోవడంతో దర వచ్చేంతవరకు పండించిన పంటను కోల్డ్ స్టోరేజీలలో నిలువ ఉంచుకునే పరిస్థితి వచ్చింది.దీంతో రైతులు కోల్డ్ స్టోరేజ్ వద్దకు పంటను తీసుకొని వెళ్ళగా కోల్డ్ స్టోరేజ్ లన్నీ నిలువలతో నిండి ఉన్నాయని,కోల్డ్ స్టోరేజ్ యజమానులు చెప్తున్నారు. దీంతో రైతులు అయోమయంలో పడిపోతున్నారు.మిర్చి కొనుగోలు చేస్తున్న వ్యాపారుల బస్తాలను దిగుమతి చేస్తున్నారనీ సంఘా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్ అన్నారు.కోల్డ్ స్టోరేజ్లలలో రైతులు పండించిన పంటను రైతులు నిలువ చేసుకునే విధంగా మార్కెట్ అధికారులను పర్యవేక్షణ చేయించి రైతుల పంటలకు నష్టం వాటిల్లకుండా తగు చర్యలు తీసుకొని,రైతులను ఆదుకోవాల్సిందిగా తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ కమిటీ విజ్ఞప్తి చేస్తుంది.ఈకార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు జెండా అంబయ్య,కమిటీ సభ్యులు కూచన కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# చట్ట వ్యతిరేక పనులకు పాల్పడిన ఖాకీలు సస్పెండ్

తరంగాలు/కేసముద్రం/



కొన్ని రోజుల క్రితం కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు కానిస్టేబుళ్లపై వచ్చిన ఆరోపణల గురించి విచారణ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.పోలీస్ శాఖలో పనిచేస్తూ ఇలాంటి చర్యలకు పాల్పడటం దురదృష్టకరమని తెలిపారు.ఈ ఘటనలో చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించిన ఇద్దరు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేయడం జరిగిందని వివరించారు.చట్టం పరిధిలో అందరూ సమానమే అని,పోలీసులైనా,ప్రజలయినా చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.భవిష్యత్తులో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ ఇలాంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.కావున ఇట్టి విషయమై ఎవరూ కూడా సామాజిక మాధ్యమాల్లో అలజడి సృష్టించవద్దని విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రజల క్షేమం కోసమే పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని తెలియజేశారు.

# ముగిసిన స్నాతకోత్సవ స్పోర్ట్స్ మీట్

**-విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన కళాశాల చైర్మన్, ప్రిన్సిపల్**

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

వరంగల్ ములుగు రోడ్డు లోని ఎల్బీ కళాశాలలో స్నాతకోత్సవం పురస్కరించుకొని కళాశాలలో రెండు రోజులపాటు స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డా. అరుణ డిహెచ్ రావు తెలిపారు.ఈ స్పోర్ట్స్ మీట్ లో వివిధ కళాశాల నుండి క్రీడాకారులు పాల్గొని ప్రతిభ కనబర్చారు. శుక్రవారం ఈ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మన్ నిరంజన్,సెక్రటరీ ఈ.రాజేందర్,ట్రెజరరి ఆనంద్, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ డా. రాజేందర్ రెడ్డి,కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బి.సుధాకర్ పాల్గొన్నారు.అనంతరం ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.బాస్కెట్బాల్ పోటీలలో పురుషులు మహబూబాద్ జట్టు ప్రథమ బహుమతి,హన్మకొండ జట్టు ద్వితీయ బహుమతి,మహిళలలో వరంగల్ ఎన్ఐటి జట్టుకు ప్రథమ బహుమతి హనుమకొండ కిడ్స్ కాలేజ్ జట్టుకు ద్వితీయ బహుమతి,కబడ్డీలో పురుషుల విభాగంలో హనుమకొండ కేడీసీ జట్టుకు ప్రథమ బహుమతి, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ జట్టుకి ద్వితీయ బహుమతి,మహిళ విభాగానికి హనుమకొండ కేడీసీ జట్టుకు ప్రథమ బహుమతి,యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ జట్టుకి ద్వితీయ బహుమతి 2.5 కేలో మీటర్ రన్ లో పురుషులు హన్మకొండ కేడిసి కళాశాల డి.రాజు గోల్డ్ మెడల్,యూనివర్సిటీ బిపిడి నుంచి కే.ప్రవీణ్ సిల్వర్ మెడల్, యూనివర్సిటీ బిపిడి నుంచి ఎం జలపతి బ్రాండ్ మెడల్,మహిళా విభాగం నుండి యూనివర్సిటీ బి పి డి నుండి నర్మదా గోల్డ్ మెడల్, వరంగల్ ఎల్ బి కళాశాల నుండి ఎం దీపిక సిల్వర్ మెడల్, యూనివర్సిటీ బీపీడీ నుండి ఎం.దీపిక బ్రాండ్ మెడల్,2.5 కిలోమీటర్ ఛాంపియన్షిప్ గా పురుషుల,మహిళల విభాగంలో కేయూ బిపిడి విజేతలుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల వ్యాయామ అధ్యాపకులు,కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ ఎంపీ టికెట్ కేటాయించాలి

**-ఢిల్లీలో ఏఐసిసి సిఇసి పెద్దలను కలిసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**





తరంగాలు ప్రతినిధి హైదరాబాద్
ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ, సెంట్రల్ ఎలక్షన్ కమిటీ మెంబర్స్ అంబికా సోనీ, సప్పుల్, పి పి సింగ్ లను డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కలిసి బయోడేటాను అందించారు. అనంతరం వరంగల్ ఎంపీ టికెట్ కేటాయించాలని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కోరారు. ఏఐసిసి పెద్దలు, ఎలక్షన్ కమిటీ మెంబర్స్ వృత్తిరీత్యా వైద్యులు అయిన రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ గురించి పేద ప్రజల పక్షాన పోరాడుతున్న తీరు గురించి ప్రస్తావిస్తూ ఆశీర్వదించడం జరిగింది . తప్పకుండా కాంగ్రెస్ పార్టీ రామకృష్ణ లాంటి వ్యక్తులను కాపాడుకుంటుందని మంచి అవకాశాలు కల్పిస్తుందని ఏఐసిసి పెద్దలు,ఎలక్షన్ కమిటీ మెంబర్స్ అనడం జరిగింది .రామకృష్ణ మాట్లాడుతూ ఏఐసిసి పెద్దలు , తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద పూర్తి నమ్మకం ఉందని వరంగల్ టికెట్ తప్పకుండా తనకే వస్తుందని పూర్తి నమ్మకంతో ఢిల్లీలో ఉన్న పెద్దలందరినీ కలుస్తూ ఉన్నానని, పెద్దలందరూ ఆశీర్వదించడం చాలా సంతోషంగా ఉందని ఇంకా కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పనిచేస్తానని పేద ప్రజల పక్షాన నిలబడతానని ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రాష్ట్రంలో పనిచేస్తానని డాక్టర్ రామకృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా నాయకులు వల్లాల జగన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# సంగెం ఎంపిపిపై అవిశ్వాస తీర్మానం

**-ఆర్డీవో కి తీర్మాణం అందచేసిన ఎంపిటిసిలు**



తరంగాలు /సంగెం
సంగెం మండలం ఎంపిపి కందకట్ల కళావతి పై మండల ఎంపిటిసిలు అవిశ్వాస తీర్మానాన్ని వరంగల్ ఆర్డీఓ సీదం దత్తు కి శుక్రవారం అందచేసినట్లు వారు తెలిపారు.బి.ఆర్.ఎస్.పార్టీలో కొనసాగుతూ,పదవులు అనుభవిస్తూ పార్టీ ద్రోహం చేస్తూ వేరే పార్టీలో చేరుతున్న తరుణంలో ఎంపిపి పై అవిశ్వాస తీర్మానం చేయడం జరిగిందని ఎంపిటిసిలు తెలిపారు.బి.ఆర్.ఎస్.పార్టీ అవకాశం కల్పిస్తే ఎంపిపి అయిన మీరు ఆ పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.పార్టీలో ఉంటూ పార్టీ కి ద్రోహం చేయాలని చూసేవారిని సహించేదిలేదని వారు తెలిపారు.మా నాయకులు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వెంటే కొనసాగుతామని తెలిపారు.మండలంలోని బి.ఆర్.ఎస్.పార్టీ శ్రేణులు ఎవరు ఇలాంటి నమ్మక ద్రోహుల మాటలువిని మోసపోవద్దని,పార్టీ మారవద్దాని కోరారు. ఆర్డీఓ ని కలిసిన వారిలో జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి,మండల అధ్యక్షులు పసునూరి సారంగపాణి, వైస్ ఎంపిపి బుక్క మల్లయ్య, ఎంపిటిసిలు గుగులోతు వీరమ్మ,రంగరాజు నరసింహస్వామి,సుతారి బాలకృష్ణ,మెట్టుపల్లి మల్లయ్య,అడ్డగట్ల దుర్గారావు,కట్ల సుమలత,గాయపు ప్రచూర్ణ,కొనకటి రాణి,గుగులోతు పద్మ,బొమ్మ పావని,కో ఆప్షన్ మన్సూర్ అలీ తదితరులు ఉన్నారు.

# ఏసీబీకి చిక్కిన సబ్ రిజిస్టార్ తస్లీమా

**-మహబూబాబాద్ లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో ఏసీబీ అధికారుల సోదాలు**
**-సబ్ రిజిస్ట్రార్ తస్లీమా , ప్రైవేట్ ఉద్యోగి పై కేసు నమోదు...**
**-సామాజిక సేవ ముసుగులో సామాన్యులను పట్టిపీడిస్తున్న అవినీతి అధికారి పాపం పండింది**



తరంగాలు/మహబూబాబాద్/
మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన గుండగాని హరీష్ ఒకఎకరం 28 గుంటల భూమి కొనుగోలు చేశారు అందులో 128 గజాలు రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు రిజిస్ట్రేషన్ కార్యాలయానికి మార్చి మొదటి వారంలో వచ్చారు. రిజిస్ట్రేషన్ చేసేందుకు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగి వెంకట్ ను కలిసి నగదును ఇవ్వాలని మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లిమా చెప్పారు. ఈ క్రమంలో హరీష్ లంచం ఇవ్వడం ఇష్టం లేక వరంగల్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.ఈ క్రమంలోనే శు క్రవారం సాయంత్రం హరీష్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో వెంకట్ కు 19 వేల 500 డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు వరంగల్ ఏసీబీ డీఎస్పీ తెలిపారు. అంతేకాకుండా రూ.1,72,000 కు సరైన లెక్కలు లేనందున వాటిని కూడా సీజ్ చేసినట్లు అధికారులు వివరించారు.

# ఎమ్మెల్యేను ఆహ్వానించిన పాస్టర్స్



తరంగాలు/కేసముద్రం/
శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో , మహబూబాబాద్ నియోజక వర్గ శాసనసభ్యులు భూక్యా మురళీ నాయక్ వారికి గల ఆసుపత్రిలో మర్యాదపూర్వకముగా కలిసి సన్మానించిన మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పిల్లి కుమారస్వామి మరియు ఎం డి పి ఎల్ ఎఫ్ ఫౌండర్ అండ్ చైర్మన్ బిషప్ మళ్లెపాక తిమోతి మరియు కేసముద్రం మండల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు అప్పాల పేతురు మరియు ఎం డి పి ఎల్ ఎఫ్ చీఫ్ పాట్రాన్స్ ఆర్.సామ్యూల్, పి.సంపత్ కుమార్, ఎం ఎం టి ఎఫ్ అద్యక్షులు బల్లెం మార్క్, కోశాధికారి బొబ్బిలి వినోద్ ,మరియు నెల్లికుదురు పాస్టర్ ఫెలోషిప్ జనరల్ సెక్రెటరీ బాసికర్ల అనుదీప్ మరియు ముఖ్య సలహాదారులు కే. జోసఫ్ రెడ్డి మరియు గంజి శ్రీనివాస్ రెడ్డి, కర్ర నరసింహారెడ్డి. రానున్న మట్టల ఆదివారం,గుడ్ ఫ్రైడే, ఈస్టర్ వేడుకలో పాల్గొని దైవ ఆశీర్వాదాలు పొందుకోవాలని ప్రేమతో ఆహ్వానించారు.

# జాగృతి పోలీస్ కళాబృందంఆధ్వర్యంలో అవగాహన సదస్సు



తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి
శుక్రవారం రోజు జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్ ఆదేశాల మేరకు రాత్రి 7:20 గంటల నుండి రాత్రి 9:30 గంటల వరకు ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలోని సుందరయ్య నగర్ లో చదువు,రోడ్డు ప్రమాదాలు, డయల్100, బాల్య వివాహాలు, సిసి కెమేరాలు,మరియు గుట్కా,గంజాయి డ్రగ్స్ వల్ల యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, మూఢ నమ్మకాలపై మేజిక్ షో,ముసలి తల్లి తండ్రులను మంచిగ చూసుకోవాలని,తదితర అంశాలపై పాటల ద్వార, మరియు సైబర్ క్రైమ్స్ నాటిక ద్వార ప్రదర్శిస్తు1930 సైబర్ టోల్ నంబర్ గురించి చెప్తూ ప్రశాంత వాతావరణ లో ఎన్నికలు జరుపుకోవాలని ఎటువంటి గొడవలు పెట్టుకోవద్దని పాటల ద్వార చెప్పినారు.ఈ కార్యక్రమానికి ఏనుమాముల సి ఐ పులి రమేష్ ,ఎస్ ఐ శ్రీకాంత్ , నర్సింహరావు,పోలీస్ కానిస్టేబుల్స్ ఆఫీసర్స్ కళాబృందం ఇంచార్జి ఉమెన్ ఏ ఎస్ ఐ నాగమణి, సభ్యులు,హెచ్ సి విలియమ్, వెంకటేశ్వర్లు,పీసీ రత్నయ్య, హోమ్ గార్డ్స్, శ్రీనివాస్, నారాయణ, విక్రంరాజ్ చిరంజీవి,మరియు కాలనీ ప్రజలు మొత్తం 250 మంది పాల్గొన్నారు.



# మంత్రి సీతక్క ను సన్మానించిన జర్నలిస్టులు



తరంగాలు /కన్నాయిగూడెం
ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క మంత్రి అయిన తర్వాత కన్నాయిగూడెం మండలానికి మొదటి సారిగా వచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని ముప్పనపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కి కన్నాయిగూడెం వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం జర్నలిస్టుల సంక్షేమ పథకాలు, ఇంటి స్థలాల గుర్తించి మంత్రి తో మాట్లాడారు. వెంటనే మంత్రి సీతక్క స్పందించి జర్నలిస్టుల సంక్షేమ పథకాలు అందేలా చేస్తానని హామీ ఇచ్చారు.

## ఎన్నికల కోడ్ అమలు అయినందున


# జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ కమిటీ ని ఏర్పాటు చేసినారు



తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి //
ఈ కమిటీ నందు జిల్లా సహకార అధికారి కన్వీనర్ గా ప్రాజెక్ట్ డైరెక్టర్, డి.ఆర్.డి.ఎ మరియు అసిస్టెంట్ ట్రెజరీ అధికారులు మెంబర్లుగా ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరైన పత్రాలు, ఆధారాలు లేకుండా రూ.50,000/- కన్నా ఎక్కువ నగదును అలాగే రూ.10,000/- కన్నా ఎక్కువ విలువ చేయు వస్తు సామాగ్రులను తీసుకుని ప్రయాణించవద్దని తెలిపినారు. ఒకవేళ అలా జరిగితే అట్టి నగదును వారు ఎన్నికల నిబంధనల మేరకు సీజ్ చేస్తారని, అట్టి సీజ్ చేయబడిన నగదు విడుదల కొరకు సరైన పత్రాలు, ఆధారాలతో జిల్లా సహకార అధికారి కార్యాలయం, 1 బ్లాక్, సెకండ్ ఫ్లోర్, జిల్లా సమీకృత అధికారుల కార్యాలయం, భద్రాద్రి కొత్తగూడెం నందు జిల్లా గ్రీవెన్స్ కమిటీ వారికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపినారు. వారు పరిశీలన జరిపి అట్టి నగదు ఎన్నికలకు సంబందించిన నగదు కాదని నిర్ధారించిన తదుపరి విడుదల చేస్తారని తెలిపినారు. ఈ విషయమై ఏవేని ఫిర్యాదులు ఉన్నచో మొబైల్ నెం.9100115679 నకు కాల్ చేసి కమిటీ కన్వీనర్ ను సంప్రదించవలసినదిగా తెలిపినారు.

# మాదక ద్రవ్యాలకు కేరాఫ్‌గా ఎపి

**-వైసీపి తీరుపై మండిపడ్డ పవన్ కళ్యాణ్**



తరంగాలు-అమరావతి,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వైసీపీ మాదక ద్రవ్యాలకు చిరునామాగా మార్చేసిందని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆరోపించారు. విశాఖ పోర్టులో 25 వేల కిలోల డ్రగ్స్ పట్టుబడడం ఆందోళనకరమని పేర్కొన్నారు. రాజధాని లేకుండా చేసిన వైసీపీ ప్రభుత్వం చివరకు మాదక ద్రవ్యాలకు అడ్డాగా మార్చేసిందని దుయ్యబట్టారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడ్డా ములాలు ఏపీలోనే ఉండడం సిగ్గు చేటని అన్నారు. ఈ అప్రదిష్టను మోస్తున్న తరుణంలో విశాఖ పోర్టులో 25వేల కిలోల డ్రగ్స్ దొరకడం మరింత ఆందోళన కలిగించే విషయమని తెలిపారు. భారీ ఎత్తున మాదక ద్రవ్యాలు దిగుమతి చేసుకోవడం వెనుక ఎవరు ఉన్నారో వెంటనే వెలికి తీయాలని డిమాండ్ చేశారు. గుజరాత్‌లో డ్రగ్స్ దొరికినప్పుడు కూడా మూలాలు విజయవాడలోని ఒక ప్రముఖ ట్రేడర్‌దని తేలిందని విమర్శించారు. ఆ సంస్థ వెనుక ఉన్న పెద్దల గురించి కూడా లోతుగా విచారించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వైసీపీ సర్కార్ డ్రగ్స్ రాజధానిగా మార్చిందని స్వయాన ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించడం పరిస్థితికి అద్దం పడుతుందని పేర్కొన్నారు. కేంద్ర నిఘా సంస్థలు డ్రగ్స్ రాకెట్‌ను ఛేదించేందుకు చేపట్టిన ఆపరేషన్ గరుడను మరింత లోతుగా చేసి రాష్ట్రంలోని డ్రగ్స్ మాఫియాను కట్టడి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# వాడి వేడిగా మండల సర్వసభ్య సమావేశం

**-అంగన్వాడి, మిషన్ భగీరథ, పి ఆర్, విద్య , వైద్య శాఖల అధికారుల పనితీరుపై మండిపాటు...**
**-అక్రమ వెంచర్ల పై చర్యలు తీసుకోవాలి...**
**-అధికారుల తీరు మార్చుకోవాలి...**
**-ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం బిక్షపతి...**









**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**
మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. ఎంపీపీ అన్నమనేని అప్పారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదిక చదివి వినిపించారు. ఈ సందర్భంగా పలువురు ఎంపీటీసీ సభ్యులు పలు సమస్యలపై అధికారులను ప్రశ్నించారు. ఇల్లంద ప్రభుత్వ పాఠశాలలో ఉన్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఎందుకు వర్ధన్నపేట లోని ప్రైవేట్ పాఠశాలకు మార్చారని ఎంఈవో రంగయ్య తీరుపై సభ్యులు మండిపడ్డారు. అంగన్వాడి, మిషన్ భగీరథ, పి ఆర్ ఎ ఈ, విద్య , వైద్య శాఖల అధికారుల పనితీరుపై ఎంపిపి అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం బిక్షపతి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలలో జరిగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఫోటో కాల్ పాటించడం లేదని, అదేవిధంగా ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించడం లేదని మండిపడ్డారు. మరొక్క సారి ఇలాంటి తప్పిదాలు జరిగినట్లు మా దృష్టికి వస్తె తగిన చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో రిజిస్టర్లు రాయలేని పరిస్తితిలో టీచర్లు ఉన్నారని, రికార్డుల్లో ఉన్న పిల్లల సంఖ్యకు ప్రస్తుతం అంగన్వాడి కేంద్రాలకు వస్తున్న పిల్లల సంఖ్యకు మధ్య చాలా తేడా ఉంటుందని అన్నారు. తనిఖీల్లో భాగంగా వెళ్ళినప్పుడు వారం రోజుల సరుకులు ముందుగానే ఇస్తున్నట్టు చెప్పారని అలా ముందుగా ఇవ్వాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేస్తూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఐసిడిఎస్ అధికారులకు ఎంపీపీ సూచించారు. మండలం లోని ఇల్లంద, కట్రియాల, ఉప్పరపెల్లి గ్రామాల పరిధిలో అక్రమ వెంచర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని వాటిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సభ్యులు కోరారు. ఈ విషయం పై ఎం పి ఓ ధనలక్ష్మి ని వివరణ కోరగా మండల పరిధిలోని వెంచర్లు గ్రామ పంచాయతీ నుండి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని చెప్పారు.మా దృష్టికి వచ్చిన వెంచర్ల యజమానులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని అన్నారు. ఎవరైనా సరే అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పి ఆర్ ఏ ఈ రాజేందర్ ప్రగతి నివేదిక చదివి వినిపిస్తున్న సందర్భంగా సిసి రోడ్ల బిల్లులు కావాలనే పెండింగ్లో పెడుతున్నాడని , లంచం ఇచ్చిన వారి పని తొందరగా చేస్తున్నాడని జెడ్పిటిసి మార్గం బిక్షపతి ఆగ్రహం వ్యక్తం చేశారు.పిఆర్ఎఈ రాజేందర్ డబ్బులు ఇచ్చిన వారి పనులు చేస్తూ...డబ్బులు ఇవ్వని వారిని కావాలనే ఇబ్బందులకు గురిచేస్తున్నాడని మండిపడ్డారు. దీంతో ఏడాదికిపైగా చేసిన పనుల బిల్లులు నిలిచిపోయాయయని, అప్పులు తెచ్చి పనులు చేస్తే వడ్డీ పెరిగిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, వైస్ ఎంపీపీ చొప్పరి సోమలక్ష్మి సోమయ్య, ఎంపీఓ దనలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్,బిజెపిలకు దిక్కులేదు

**-మా అభ్యర్థులకు వలవేసి టిక్కెట్లు**
**-రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ విఫలం**
**-జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర రెడ్డి**



**తరంగాలు -హైదరాబాద్** : కాంగ్రెస్, బిజెపిలకు దిక్కులేక బిఆర్ఎస్ నేతలను రప్పించి టిక్కెట్లు ఇస్తున్నారని, బీఆర్ఎస్ నుంచి వేరే పార్టీలోకి వెళ్లేవారిని వదిలిపెట్టేది లేదని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. పార్టీ మారే నేతలు పదవులకు రాజీనామా చేసి వెళ్లాలని చెప్పారు. పార్టీ మారిన నేతలని ప్రజలు చెప్పులతో కొడతారని వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం నాడు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఎంపీ అభ్యర్థులు లేక తమ పార్టీ నేతల వెంట పడుతున్నారని మండిపడ్డారు. కొందరు పిరికి పందలు పార్టీ మారుతున్నారని ధ్వజమెత్తారు. స్వలాభం కోసం రాజకీయాలను భ్రష్టు పట్టించిన నేతలు ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్లడం శోచనీయమని అన్నారు. అక్రమాలు చేసిన వారు పార్టీ మారితే వారి అక్రమాలను బీఆర్ఎస్సే బయట పెడుతుందని హెచ్చరించారు. అకాల వర్షాల వల్ల రాష్ట్రంలో రెండు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని చెప్పారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు భరోసా కల్పించకుండా గత కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదని అన్నారు. గత ప్రభుత్వంలో అంచనాలు వేసి వెంటనే నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వంలో రైతు బంధు నిధులను త్వరగా రైతుల ఖాతాల్లో వేశామని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు రైతులకు డబ్బులు ఇవ్వలేదని అన్నారు. తాము రైతు బంధు కోసం సిద్ధంగా ఉంచిన నిధులు ఏ కాంట్రాక్టర్‌కు ఇచ్చారో తెలుసునని చెప్పారు. 9 నెలల్లో తాము భక్త రామదాసు ప్రాజెక్ట్ కట్టింది వాస్తవమా కాదా? అని ప్రశ్నించారు. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. వెంటనే రెండు లక్షల రైతు రుణమాఫీ, వరికి రూ. 500 బోనస్ ఇవ్వాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఎన్నికల్లో తప్పుడు అఫిడవిట్లు

**-ఆరుగురు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు**

**తరంగాలు-హైదరాబాద్,:** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా ఆరుగురు ఎమ్మెల్యేలకు తెలంగాణ హైకోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఎన్నికల అఫిడవిట్లు తప్పుగా సమర్పించారని ప్రత్యర్థులు పిటిషన్లు వేశారు. దానం నాగేందర్ ఎన్నికను రద్దు చేయాలంటూ ఆయన ప్రత్యర్థి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేందర్ ఓటర్లను ప్రలోభపెట్టారని పిటిషనర్ తరపున సుంకర నరేశ్ కోర్టుకు తెలిపారు. ఓటర్లకు డబ్బులు పంచడంతో పోలీసు స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయని చెప్పారు. ఆయన సతీమణి పేరు మీద ఉన్న ఆస్తుల వివరాలను నామినేషన్ పత్రాల్లో పేర్కొనలేదన్నారు. వాదనలు విన్న హైకోర్టు.. వివరణ ఇవ్వాలంటూ దానం నాగేందర్‌కు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే నెల 18కి వాయిదా వేసింది. దానంతోపాటు పలువురు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కోవా లక్ష్మి, మాగంటి గోపీనాథ్, కూనంనేని సాంబశివరావు, మధుసూదన్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డికి నోటీసులు పంపింది. వీరంతా ఎన్నికల్లో తప్పుడు అఫడవిట్లు సమర్పించారని హైకోర్టులో వేర్వేరు పిటిషనలు దాఖలయ్యాయి.



## బిజెపి నాలుగో విడత జాబితా విడుదల




**తరంగాలు-న్యూఢిల్లీ,**
సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో భారతీయ జనతా పార్టీ స్పీడ్ పెంచింది. తమ పార్టీ అభ్యర్థులను వరుసగా ప్రకటిస్తోంది. ఇప్పటికే మూడు విడతలుగా 275 మంది అభ్యర్థుల పేర్లను ఖరారు చేసిన బీజేపీ.. ఇప్పుడు నాలుగో విడత అభ్యర్థులను ప్రకటించింది. నాలుగో విడతలో 15 మంది ఎంపీ అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఈ జాబితాలో ముఖ్య నేతలతో పాటు.. ఊహించని వ్యక్తులకు కూడా టిక్కెట్ దక్కింది. తమిళనాడులో సీనియర్ నటి రాధికా శరత్ కుమార్‌కు బీజేపీ ఎంపీ టికెట్ ఇచ్చింది. విరుధునగర్ నుంచి ఆమె ఎంపీగా ఎన్నికల బరిలో నిలవనున్నారు.

1. పుదుచ్చేరి - ఏ. నమశివాయం
2. తిరువల్లూర్(ఎస్సీ) - పోన్ వి బాలగణపతి
3. చెన్నై నార్త్ - ఆర్.సి పాల్ కనగరాజ్
4. నమక్కల్ - కే.పీ. రామలింగం
5. తిరుప్పూర్ - ఏ.పీ మురుగనందం
6. పొల్లాచి - కే. వసంతరాజన్
7. కరుర్ - వి.వి సెంతిల్‌నాథన్
8. చిదంబరం (ఎస్సీ) - పి. కాత్యాయిని
9. నాగపట్టినమ్ - ఎస్.జి.ఎం రమేష్
10. తంజావూర్ - ఎం. మురుగనందం




# మిస్టర్ బచ్చన్ షూటింగ్ ప్రారంభం

మాస్ మహారాజా రవితేజ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. అయితే ఈ మధ్యకాలంలో ఆయన నటించిన చిత్రాలేమీ ఊహించిన స్థాయిలో ప్రేక్షకాదరణ పొందలేదు. తాజాగా రాబోయే చిత్రంతో ఎలాగైనా హిట్ అందుకోవాలని కసిగా కసరత్తులు చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన హరీష్ శంకర్ దర్శకత్వంలో 'మిస్టర్ బచ్చన్' సినిమా చేస్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త బయటకు వచ్చింది. ఈ చిత్రం షూటింగ్ షెడ్యూల్ లక్నోలో షురూ అయిందని తెలుస్తోంది. త్వరలోనే రవితేజ సెట్స్‌లో జాయిన్ కాబోతున్నారు. లక్నోలో కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారని సమాచారం. అలాగే ఈ షెడ్యూల్‌తో 50 శాతం సినిమా పూర్తి కాబోతుందని తెలుస్తోంది. రవితేజ ఇప్పటికే షూటింగ్ నుంచి విరామం తీసుకొని ఫ్యామిలీ వెకేషన్ కోసం యూఎస్ వెళ్లి తిరిగొచ్చిన విషయం తెలిసిందే. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే రవితేజ సరసన హీరోయిన్‌గా నటిస్తోంది. ఇటీవల విడుదల చేసిన టైటిల్ పోస్టర్‌లో రవితేజ తన ఫేవరేట్ లెజెండరీ యాక్టర్ అమితాబ్ పోజ్‌లో కనిపిస్తూ ఫ్యాన్స్‌ని అలరించారు. మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నాడు. రవితేజ బిగ్‌బి అమితాబ్ బచ్చన్‌కు వీరాభిమాని అన్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు మిస్టర్ బచ్చన్ టైటిల్ పెట్టడంతో సినిమాపై మరింత క్యూరియాసిటీ పెరిగింది. 'మిస్టర్ బచ్చన్..నామ్ తో సునా హోగా' అని రవితేజ చెప్పిన డైలాగ్‌తో ఈ సినిమా గ్రాండ్‌గా లాంఛ అయింది. రవితేజ కథానుగుణంగా అమితాబ్‌బచ్చన్ అభిమానిగా కనిపిస్తారని సమాచారం. ఈ చిత్రానికి ఆయనంక బోస్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, ప్రొడక్షన్ డిజైనర్‌గా అవినాష్ కొల్లా వర్క్ చేస్తున్నారు.




# శరవేగంగా దేవర చిత్రం

టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్, కొరటాల శివ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'దేవర ఈ సినిమాలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నాడు. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా రానున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తొలిభాగం 2024 అక్టోబర్ 10న విడుదల కానుంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా నుంచి దేవర టీమ్ కొత్త ఫొటోను పంచుకుంది.



# నటుడిగా ఎంట్రీ ఇస్తున్న లోకేశ్ కనగరాజ్

తమిళ స్టార్ దర్శకుడు అంటే టక్కున గుర్తొచ్చే పేరు లోకేష్ కనగరాజ్. 'మానగరం' సినిమాతో కెరీర్ ప్రారంభించిన ఇతడు 'ఖైదీ', 'మాస్టర్', 'విక్రమ్', 'లియో' సినిమాలతో ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీకి బ్లాక్ బస్టర్‌లు అందించాడు. లోకేష్ ప్రస్తుతం రజనీకాంత్ హీరోగా తలైవ 171 ప్రాజెక్ట్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే తలైవా ప్రాజెక్ట్ మొదలు కాకముందే లోకేష్ నటుడిగా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ప్రముఖ కోలీవుడ్ హీరోయిన్ శ్రుతిహాసన్ 'ఇనిమెల్' అనే మ్యూజిక్ ఆల్బమ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో నటినటిలుగా లోకేష్ కనగరాజ్, శ్రుతిహాసన్ నటిస్తున్నారు. ఇక ఈ ఆల్బమ్‌కు సంబంధించిన ప్రోమోను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఇక ఈ ప్రోమోలో శృతి, లోకేష్‌ల కెమిస్ట్రీ అదుర్స్ అనిపిస్తుంది. అయితే ఈ వీడియో చూసిన నెటిజన్లు షాక్ అవుతున్నారు. ఇది నిజంగా లోకేశ్ కనగరాజేనా.. అంటూ కామెంట్లు చేస్తున్నారు.



# ఒక్కరోజు మీ ఆయన్ను పంపరూ... నెటిజన్ పోస్ట్‌కు కుదరదన్న జ్యోతిక

18 ఏళ్ల క్రితం విడుదలైన 'నువ్వు నేను ప్రేమ'లో జంటగా నటించి ప్రేక్షకులను అలరించారు సూర్య, జ్యోతిక. ఫీల్‌గుడ్ ప్రేమకథా చిత్రంగా తెరకెక్కిన ఈ చిత్రంలో వారు భార్యాభర్తలుగా కనిపించారు. ఇందులోని ఓ సన్నివేశంలో జ్యోతిక తన భర్తను.. ఒక్కరోజుపాటు ఆయన మాజీ ప్రియురాలు వద్దకు పంపిస్తుంది. ఈ సన్నివేశాన్ని గుర్తు చేస్తూ తాజాగా ఓ యువతి జ్యోతికకు పోస్ట్ పెట్టింది. 'సైతాన్' సక్సెస్ ఎంజాయ్ చేస్తున్నారు నటి జ్యోతిక. చిత్రబృందాన్ని మెచ్చుకుంటూ గురువారం ఆమె ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. దీనిపై ఓ నెటిజన్ స్పందిస్తూ.. మేడమ్.. 'నువ్వు నేను ప్రేమ'లో మాదిరిగా సూర్యను ఒక్కరోజు నాకు అప్పుగా ఇస్తారా? ఎందుకంటే 15 ఏళ్ల నుంచి ఆయనకు నేను వీరాభిమానిని అని కామెంట్ పెట్టింది. అది కుదరదు అంటూ జ్యోతిక రిప్లై ఇచ్చారు. ఆమె నుంచి రిప్లై వచ్చేసరికి ఆ యువతి సంబరపడింది. ఓ మై గాడ్.. ఆయన ఎప్పటికీ మీవారే అని పేర్కొంది.

# సైలెంట్‌గా ఓటిటిలోకి ఆపరేషన్ వాలంటైన్



హీరో వరుణ్ తేజ్ , మాజీ మిస్ యూనివర్స్ మానుషి చిల్లర్ నటించిన చిత్రం ఆపరేషన్ వాలెంటైన్ . వార్ డ్రామా నేపథ్యంలో పాన్ ఇండియా కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రానికి శక్తి ప్రతాప్ సింగ్ హడ దర్శకత్వం వహించాడు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్కు డెడికేట్ చేస్తూ తెరకెక్కించిన ఈ చిత్రం మార్చి 2న గ్రాండ్‌గా విడుదలైంది. కాగా ఇప్పుడు సైలెంట్‌గా ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తోంది. కేవలం 20 రోజుల్లోనే పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియోలోకి డిజిటల్ డెబ్యూ ఇచ్చింది. ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. త్వరలోనే దక్షిణాది ప్రధాన భాషల్లో రిలీజ్ చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు మేకర్స్. ఇక హిందీ వెర్షన్ థియేటర్లలో విడుదలైన తర్వాత 56 రోజులకు డిజిటల్ డెబ్యూ ఇవ్వనుంది. ఈ చిత్రంలో నవ్‌దీప్, రుహానీ శర్మ, పరేశ్ పహుజ, శతఫ్ ఫిగర్, సంపత్, అలీ రెజా కీలక పాత్రల్లో నటించారు. ఏరియల్ డ్రామాగా వచ్చిన ఈ మూవీ మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. మరి ఓటీటీలో ఎలాంటి రెస్పాన్స్ రాబట్టుకుంటుందో చూడాలి. ఆపరేషన్ వాలెంటైన్ లో వరుణ్ తేజ్ ఫైటర్ పైలట్‌గా నటించగా.. మానుషి చిల్లర్ రాడార్ ఆఫీసర్‌గా కనిపించింది. వాస్తవ సంఘటనల స్ఫూర్తితో తెలుగు, హిందీ బై లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కిన ఈ మూవీని యాడ్ ఫిల్మ్ మేకర్, సినిమాటోగ్రఫర్, వీఎఫ్ఎక్స్ స్పెషలిస్ట్ శక్తి ప్రతాప్ సింగ్ హడ డైరెక్ట్ చేశాడు. ఈ చిత్రాన్ని సోనీ పిక్చర్స్-రెనాయ్‌సెన్స్ పిక్చర్స్ బ్యానర్లపై సందీప్ ముద్ద, నందకుమార్ అబ్బినేని తెరకెక్కిస్తున్నారు. వరుణ్ తేజ్ ప్రస్తుతం పలాస 1978 ఫేం కరుణకుమార్ దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ మట్కాలో కూడా చేస్తున్నాడు. ఈ మూవీని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**